
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 216 | ది. 2-11-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 216 | Date : 2-11-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |


## మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు ప్రశంసలు





**అమరావతి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఉండవిల్లి లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగృహంలో మొంథా తుఫాన్ లో మెరుగైన సేవలు అందించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను సీఎం చంద్రబాబు ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించారు. అటు కోనసీమ జిల్లాలోనూ, ఇన్చార్జి మంత్రిగా ఉన్న కృష్ణా జిల్లా లోనూ తీసుకున్న మెరుగైన తుఫాను సహాయక చర్యలు పట్ల సీఎం ప్రత్యేకంగా అభినందించారు.

# ఇదే అసలైన టీమ్ స్పిరిట్ - టీమ్ వర్క్

- వచ్చే విపత్తుల్ని ఇదే స్ఫూర్తితో ఎదుర్కొందాం
- మొంథా తుఫాన్ ఫైటర్లు అందరికీ ధన్యవాదాలు
- ఉత్తమ సేవకుల్ని అభినందించిన సీఎం చంద్రబాబు
- 137 మందికి మెమొంటోలు, ధృవపత్రాల అందజేత
- జిల్లాస్థాయిలోనూ అభినందన కార్యక్రమాలు








**అమరావతి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం...ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని ముమ్మందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు.

**సాంకేతిక సాయంతో అధిగమించాం..** 'రాష్ట్రానికి రెండు సమస్యలు ఉన్నాయి... ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్ధ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకు రాగలిగాం. ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధం చేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు... వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ.., ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. అవేర్ 2.0 వ్యవస్థతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి రియల్ టైమ్‌లోనే హెచ్చరికలు పంపించాం. వర్ష ప్రభావం, గాలులు తీవ్రత ఇలా అన్నింటినీ టెక్నాలజీతో పర్యవేక్షించి ముందస్తు జాగ్రత్తలు, హెచ్చరికలు చేశాం. అతి పెద్ద తుఫాన్‌ను నుంచి వీలైనంత వరకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు.

**ముందు జాగ్రత్తతో తప్పిన వరద నష్టం..** 'డ్రోన్ల ద్వారా తుఫానులో చిక్కుకున్నవారి ప్రాణాలు కూడా కాపాడాం. పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని, ఓ ప్రార్ధనామందిరంలో చిక్కుకున్న 15 మందిని కూడా కాపాడగలిగాం. అంతా కలిసి చేసిన సమష్టి కృషితో ఇది సాధ్యమైంది. 602 డ్రోన్లను కూడా ముందస్తుగానే సిద్ధం చేసుకున్నాం. ఓ ఎస్‌ఓపీని తయారు చేసుకుని శాటిలైట్లు, డ్రోన్లు, సీసీటీవీ కెమెరాల ద్వారా ఫ్లడ్ మేనేజ్మెంట్ చేసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి అలెర్టులు పంపించాం. ముందస్తు జాగ్రత్తగా కాలువల పూడికలు, అడ్డంకులు తొలగించాం. అందుకే భారీ వర్షాలు కురిసినా నీరు అంతా కిందికి సులువుగా ప్రవహించింది. తద్వారా వరద ముప్పు తగ్గింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్ర స్థాయిలో అందరినీ అప్రమత్తం చేసి రక్షణగా నిలిచారు. సీఎస్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ అంతా కలిసి ప్రజలను కాపాడటంలో సఫలీకృతమయ్యారు. ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు అంతా బాగా పనిచేశారు. అంతా కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చేసి చూపించాం. బాగా పనిచేసిన వారిని గుర్తించి అందరికీ స్ఫూర్తిని చాటాలనే ఈ కార్యక్రమం నిర్వహించాం. ప్రజలు కూడా ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. వారి సహకారం కూడా ప్రభుత్వానికి అవసరం. అని ముఖ్యమంత్రి అన్నారు.

## కాశీబుగ్గ ప్రమాద ఘటనలో
# 9 మంది భక్తులు మృతి

- 13 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ








**శ్రీకాకుళం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ దుర్ఘటనలో 9 మంది భక్తులు మరణించారని, మరో 13 మంది గాయపడ్డారని ప్రభుత్వం ధృవీకరించింది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. శనివారం ఏకాదశి పర్వదినం సందర్భంగా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారని ప్రభుత్వం వెల్లడించింది. ఉదయం సుమారు 15 వేల మందికి పైగా భక్తులు ఒకేసారి దర్శనం కోసం ప్రయత్నించడంతో ఆలయంలోని రెయిలింగ్ విరిగిపోయిందని.... దీంతో ఒక్కసారిగా భక్తులు ఒకరిపై ఒకరు పడిపోవడంతో తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకుందని వివరించింది. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోగా, పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారని తెలిపింది. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని, గాయపడిన వారిని హుటాహుటిన పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని వెల్లడించింది. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం, విజయవాడలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించడానికి ఏర్పాట్లు చేసినట్లు ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కాగా, ఘటనపై ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. పూర్తిస్థాయి విచారణ జరిపేందుకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల్లో భద్రతా ఏర్పాట్లు, భక్తుల రద్దీ నియంత్రణపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ విషాద ఘటనతో కాశీబుగ్గ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఒకేసారి పింఛన్లు పెంపుదల చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం

- జిల్లాలో 2,60,036 మందికి రూ 113.72 కోట్లు పంపిణీ.
- ఒక్క చాట్రాయి మండలంలోనే వివిధ రకాల పింఛన్లు పంపిణీ -రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఏలూరు/ చాట్రాయి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** చాట్రాయి మండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, మెయిన్ రోడ్డు, సాగర్ బజార్లో శనివారం అవ్వ తాతలు, దివ్యాంగులు, వితంతువులు, తదితర ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికి స్వయంగా వెళ్ళి నిరాధారణకు గురైన నిరుపేదలు యోగక్షేమాలను, ఆరోగ్య వివరాలను, గ్రామ, కుటుంబ సమస్యలను అడిగి తెలుసుకుని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లబ్ధిదారులకు నగదును అందజేశారు. ముందుగా గ్రామ ప్రజలు, మహిళలు పూలమాలలు వేసి, మంత్రికి ఘనస్వాగతం పలికాను. స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, మంత్రి ఘనంగానివాళులు అర్పించారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో 100 మందికి పైగా గొర్రెలు పెంపకం దారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ 4 లక్షలు చొప్పున నాలుగు కోట్లు మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని, బ్యాంకు అధికారులతో మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున పింఛన్లను సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వానికి మానవత్వం ఉందన్నారు. గత ప్రభుత్వం హంగుఆర్భాటాలు, రంగులు మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులపై పెట్టలేదని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలు ఇంటికి స్వయంగా వెళ్ళి పింఛన్లు సొమ్మును అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాలు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.బద్రు, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా గోసిపాతల వారి వివాహ మహోత్సవం












**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** గ్రేస్ గార్డెన్ విలువ వర్షిప్ చర్చిలో నవ జనత పత్రిక ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు, బిషప్ డాక్టర్ జి. శ్యాంబాబు ఫీబే దంపతుల కుమారుడు అనురూప్, రమ్యాల వివాహం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ కేజే విక్టర్ పాల్ అధ్యక్షత వహించగా పట్టణ ప్రముఖ దైవ సేవకులు బిషప్ అప్పికట్ల జాషువా వివాహము జరిపించగా వధూవరులకు వచ్చిన ప్రజానీకానికి రెవరెండ్ బర్నబాస్ సజ్జా ఆత్మీయ అవసరమైన వాక్య సందేశాన్ని అందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన ప్రముఖ దైవజనులు ఆర్చ్ బిషప్ కాట్రగడ్డ మార్టిన్ బిట్రగుంట ఐజయ్య బిషప్ శాంతి సాగర్ ఆర్చ్ బిషప్ డాక్టర్ పండు మద్దాల, డాక్టర్ మందా సువర్ణబాబు,పాస్టర్ యెహేజ్కేలు,రెవరెండ్ కరుణకుమార్, నేలపాటి సామ్యేలు,ఆకునూరి ఆశీర్వాదం,గోసి పాతల కుటుంబ పెద్దలు గోసిపాతల డానియెల్ అంబేద్కర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ బాబు,ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ గుడివాడ పరిసర ప్రాంత ప్రముఖ దైవజనులు శుభాశీస్సులతోపాటు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఏపీ ఎంపీ ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రియల్ న్యూస్ పత్రిక సంపాదకులు దుక్కిపాటి కృష్ణారావు, సీనియర్ జర్నలిస్టులు అజయ్, లక్కి శెట్టి వెంకట ప్రసాద్, సువర్ణ రాజు, బద్దె ప్రకాష్, శ్రీనివాస్ మరియు ఏపీ ఎంపీఏ నాయకులు,నవ జనత, సువార్త వెలుగు జర్నలిస్టులు, ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, రెవెన్యూ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలవరం నిర్వాసితులకు రూ. 1000 కోట్లు పంపిణీ

- వేలేరుపాడులో పండుగ వాతావరణం
- 2026 డిసెంబర్ కల్లా ఫేజ్ -1 నిర్వాసితులందరికీ పూర్తిస్థాయి పరిహారం ఇచ్చి తీరతాం
- పరిహారం పంపిణీలో దళారులను నమ్మొద్దు, మోసపోవద్దు
- నిర్వాసితులకు పరిహారం పంపిణీ సభలో మంత్రి నిమ్మల



**ఏలూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిర్వాసితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడులో శనివారం పండుగ వాతావరణం లో జరిగిన నిర్వాసితుల సభలో రూ. 1000 కోట్లు పంపిణీ చేశారు. నిర్వాసితులకు భూసేకరణ, మరియు పునరావాసం పరిహారం నగదును బ్యాంకు ఖాతాలలో జమ చేసే కార్యక్రమం పూర్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు నిర్వాసితులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడారు. చారిత్రక పోలవరం ప్రాజెక్టు కు సంబంధించి త్యాధనులైన నిర్వాసితులందరికీ పరిహారం అందించడంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు కొండంత అండగా నిలిచిన పవన్ కళ్యాణ్, వీరికి కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతునిచ్చిన ప్రధానమంత్రి మోదికి మనమంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని పిలుపునిచ్చారు. నాడు నేడు కూడా చంద్రన్న హయాంలోనే నిర్వాసితులకు న్యాయం జరిగిందని రామానాయుడు స్పష్టం చేశారు. అందులో భాగంగానే 2016 లో రూ. 700 కోట్ల రూపాయలు పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఈ ఏడాది జనవరిలో 900 కోట్లు ఇచ్చిన సంగతి మీకు తెలుసు అన్నారు. ఇప్పుడు రెండోసారి 1000 కోట్లు మీ ఖాతాల్లో జమవుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా నిర్వాసితులందరినీ కూటమి ప్రభుత్వం నిండు మనసుతో ఆదరిస్తుందన్నారు. మీకు అండగా నిలబడుతుందన్నారు. గత 5ఏళ్ళ వైసిపి పాలనలో పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారు.

## పునరావాస కేంద్రాల్లో సహాయం అభినందనీయం - డీఎస్పీ జి రామాంజనేయులు



**గుంటూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కర్లపాలెం మండలం పరిధిలో ఉన్న పునరావస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయం చేయుట అభినందనీయమని బాపట్ల డి.ఎస్.పి జి రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఎండి .మొహిద్దిన్ బేగ్ సహకారంతో కర్లపాలెంఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో మండల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతమైన తుమ్మలపల్లి లో 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొహిద్దిన్ బేగ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటము మానవతా ధర్మమని అన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల సీఐ హరికృష్ణ, కర్లపాల్ ఎస్ఐ రవీంద్ర, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు, మందపాటి పరమానంద కుమార్, కర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, అజీమ్ ఖాన్, సర్పంచి దెబ్బకూటి ఏడుకొండలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## పింఛన్ పంపిణీలో నేను సైతం

● తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పద్మశాలి వీధిలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో నేను సైతం అన్న చందంగా తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి పాల్గొన్నారు.

## కార్తీక శుద్ధ ఏకాదశి శివయ్య పూజలకు పోటెత్తిన భక్తులు



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా భక్తులు పోటెత్తారు. శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ ఋతువు కార్తీకమాస శుద్ధ ఏకాదశి శనివారం సందర్భంగా స్వామివారికి మహా కుంభాభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు మీడియా సమావేశం లో విలేఖర్లకు తెలియజేశారు.



మహా కుంభాభిషేకం ల్యాండ్ లార్డ్ మాజీ సర్పంచ్ కుక్కడపు ప్రసాదరావు అలివేలు మంగతాయారు దంపతులు కుక్కడపు శ్రీరామచంద్రమూర్తి సుష్మా దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమాలను 50 మంది జంటలతో చేయటం జరిగింది అని చెప్పారు. వారి నాయకత్వంలో 500 మందికి అన్న ప్రసాద వితరణ అందించామని సాయంత్రం కుంకుమ పూజ కార్యక్రమంలో సుహాసినిలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నట్లు చెప్పారు.

## పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగ ఫలితమే ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటు



**తిరువూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి నవంబర్ 1 వ తారీఖున ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటానికి కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు గారు ,తిరువూరు పట్టన నాయకులు ,కార్యకర్తలు. తెలుగు వారి కోసం ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటానికి నాంది పలికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు గారు అని, నేటి యువతకు ఆయన ఒక ఆదర్శం అని ఆయన జీవిత విశేషాలు గురించి తెలపడం జరిగినది.

## కె.యూ. ఆంగ్ల విభాగంలో స్పాట్ అడ్మిషన్లు..

**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కృష్ణా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎం ఏ ఆంగ్ల శాఖ లో సీట్లు భర్తీకి త్వరలో స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ఆంగ్ల శాఖ విభాగాధిపతి ఆచార్య ఈ దిలీప్ తెలిపారు. వివిధ కారణాల వల్ల గతంలో విద్య ను అభ్యసించలేని వారికి ఇది సదవకాశమని, ఆంగ్ల శాఖలో ఎం ఏ కు సంవత్సరానికి ఫీజు పదకొండు వేలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్ల లో చేరే వారికి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదన్నారు. సీటు కోసం ఆసక్తి ఉన్న వారు 9494747401 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చన్నారు. ఇటీవల ఎం ఏ పూర్తి చేసిన వారు నూరు శాతం ఉద్యోగం పొందారని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## నియోజకవర్గంలో 42 వేల మందికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**మైలవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గంలో 42 వేల మంది లబ్ధిదారులు రూ.18.18 కోట్లు పెన్షన్లు రూపంలో అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. మైలవరం పట్టణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత, నేత కార్మికులతో పాటు సామాజికంగా వెనుకబడిన పలు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా రూ.4వేల నుంచి రూ.15వేల ఆర్థిక సాయం పింఛన్ రూపం లో లభిస్తుందన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా నవంబర్ నెలకు సంభందించి 42,094 మంది కి రూ.18,18,28,000లు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టంచేశారు. రెడ్డిగూడెం మండలంలోని 7,169 మందికి రూ.3,06,13,500లు,మైలవరం మండలంలోని 9,527 మందికి రూ.4,12,26,500లు, జి.కొండూరు మండలంలో 8,490 మందికి రూ.3,63,22,000లు,కొండపల్లి మున్సిపాలిటీ లో 5,236 మందికి రూ.2,30,73,000లు, ఇబ్రహీంపట్నం మండలంలో 4,755 మందికి రూ.2,04,82,500లు,విజయవాడ రూరల్ మండలంలో 6,917 మందికి రూ.3,01,10,500 లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు తెలియజేశారు. మొంథా తుఫానును కూడా కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తినష్టం లేకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు తో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ పకడ్బందీగా చర్యలు చేపట్టి ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను రక్షించడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. అనురాధ, ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యత సేకరణ ప్రారంభం

-తొలిరోజు అధిక సంఖ్యలో సభ్యుల నమోదు



**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు సేకరణ ప్రారంభమైంది. తొలిరోజు శనివారం స్థానికంగా ఓ హొటల్లో సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ మ-ఖ్య నేతల ఆధ్వర్యంలో ప్రారంభించారు. క్లబ్ సభ్యత్వం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కాగా అప్పటికే హొటల్ గదికి సభ్యులు అధిక సంఖ్యలో చేరుకున్నారు. తొలిరోజు సుమారు 70 మంది సభ్యులు తమ సభ్యత్వాన్ని కాకినాడ ప్రెస్ క్లబ్లో తీసుకున్నారు. కొందరు దూరంగానూ, ఇతర ప్రాంతాలకు వెళ్లడం వల్ల వారికి సభ్యత్వ నమోదు నిమిత్తంకు గడువుకు కార్యవర్గం సమయం ఇచ్చారు. క్లబ్లో సభ్యత్వం అందరికీ ఇస్తామని అయితే సభ్యులు ఈ పాత్రికేయ వృత్తికి పూర్తి న్యాయం చేయాలని నేతలు వారికి స్పష్టం చేశారు. మొత్తం సభ్యత్వం పూర్తయిన వెంటనే అందరితో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసి వారిలో ఈ వృత్తికి న్యాయం చేయలేరని తెలుసుకున్న వారికి సభ్యుల అనుమతితో వారి సభ్యత్వాన్ని తొలగింపునకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈసారి అందరూ కలిసి సభ్యుల సంక్షేమం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు నేతలు స్పష్టం చేశారు. అంతకు ముందు కాకినాడ నగరంలో జరుగుతున్న రాజకీయ విశేషాలు గురించి చర్చించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిఏ అచ్యుత రామారావు, కార్యదర్శి జి శోభన్ బాబు, కోశాధికారి కే శ్రీనివాసరావులతోపాటు సభ్యులు ఎన్వి ప్రసాద్ బాబు, నక్క చిట్టిబాబు, వి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, కే రాజు, బి స్వామి అయ్యప్ప, బి రమేష్ బాబు, విక్టర్, మూర్తి, శర్మ, వాసు, తిరుమలేష్, బొబ్బిలి రాజేశ్వరరావు, గంగాధర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విధి నిర్వహణ లో నిబద్ధతో పని చేసిన వ్యక్తి కుందూరు నాగిరెడ్డ

-ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ జాయింట్ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ట్రాన్స్ పోర్ట్ అధికారి ఏ.మోహన్



**విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ లో విజయవాడ (ఎన్టీఆర్ జిల్లా) జిల్లా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ నందు గత 37 సవంత్సరాలు గా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తు జిల్లా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ కార్యాలమం నందు ఉద్యోగ విరమణ చేసినారు. ఈ సందర్భంగా కుందూరు నాగిరెడ్డి కి విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ కార్యాలయం లో తన ఉద్యోగ పదవి విరమణ ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ ఉద్యోగులు అందరూ కలసి నాగిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. నాగిరెడ్డి ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ జాయింట్ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ ఇంచార్జ్ అధికారి ఎ. మోహన్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్, విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ నందు 37 సవంత్సరాలు కానిస్టేబుల్ గా నిబద్ధతో నిక్కచ్చిగా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ లో పని చేసిన వ్యక్తి కుందూరు నాగిరెడ్డి అని ఆయన కొనియాడారు. నాగిరెడ్డి డిపార్ట్ మెంట్ లో కానిస్టేబుల్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి అంచెలు అంచెలుగా ఎదిగుతూ ఉన్నత అధికారుల తో ఎన్నో మన్నలలు పొంది, ఎన్నో ప్రశంసా పత్రాలు, ఎన్నో అవార్డులు పొంది డిపార్ట్ మెంట్ కోసం ఎంతో బాధ్యత గా పని చేసిన వ్యక్తి కుందూరు నాగిరెడ్డి అని ఆయన కొనియాడారు. డిపార్టు మెంట్ నందు అధికారులు తనకు ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పిన అధికారుల వద్ద తనకు మాట రాకుండా చాక చక్యంగా పని చేసేవారని ఆయన అన్నారు. విజయవాడ ఎన్టీఆర్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ నందు 37 సవంత్సరాలు పైగా కానిస్టేబుల్ గా ఉద్యోగ పదవి బాధ్యతలు చేపట్టి పదవి విరమణ చేయుచున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో నాగిరెడ్డి దంపతులు కి ఆ భగవంతుడు మంచి ఆరోగ్యం ఇవ్వాలని దేవుడు నీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ,ఇంచార్జీలు ఆర్. ప్రవీణ్, కె. వేంకటేశ్వర రావు, అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ యం. రాజా బాబు, రిటైర్డ్ ఆర్టిఓ జె. రాజారావు, కె. భద్రచలం (రాజా) విజయవాడ ట్రాన్స్ పోర్ట్ డిపార్టు మెంట్ అధికారులు,ఉద్యోగులు సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.


## క్రమశిక్షణ, నైతిక విలువలు గౌరవం ను పెంపొందిస్తాయి - చాగంటి కోటేశ్వరరావు



**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విద్యార్థులు నైతిక విలువలతో ఉంటూ క్రమశిక్షణతో ముందుకు వెళుతూ ఉన్నప్పుడే వారు జీవితంలో ముందుకు వెళ్లగలరని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రాష్ట్ర నైతికత, విలువల ప్రభుత్వ సలహాదారులు చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మచిలీపట్నం లోని దేవాలయాల సందర్శనార్థం విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, రాష్ట్ర నైతికత, విలువల ప్రభుత్వ సలహాదారులు చాగంటి కోటేశ్వరరావు మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు గల ఐఎంఏ ఫంక్షన్ హాలు నందు పలువురు విద్యార్థులతో శనివారం ముచ్చటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నైతికత మరియు విలువలు మనిషి జీవితానికి ఆధార స్తంభాలు అని, నైతికత అంటే సత్యం, న్యాయం, కరుణ, నమ్మకం వంటి సద్గుణాలను పాటించడం అన్నారు. విలువలు అంటే మన ప్రవర్తనకు మార్గదర్శకమైన సూత్రాలు, ఇవి కుటుంబం, సమాజం, విద్య ద్వారా అభివృద్ధి చెందుతాయి అన్నారు. నైతికత మరియు విలువలు ఉన్నవారు ఇతరులను గౌరవిస్తారు అని, సమాజంలో సమానత్వం మరియు శాంతి నెలకొల్పుతారు అన్నారు. ఇవి వ్యక్తిత్వ వికాసానికి, మంచితనానికి ప్రతీకలు అన్నారు. జీవితంలో సక్సెస్ మాత్రమే కాకుండా మంచి మనిషిగా ఎదగడానికి కూడా నైతికత విలువలు ఎంతో అవసరం అన్నారు. వాటిని పాటించడం ద్వారా మన జీవితం సార్థకం అవుతుందని, దాని ద్వారా కుటుంబం మరియు సమాజం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు వెళ్ళినప్పుడే భవిష్యత్తులో మంచి ఉన్నత పురో గ అభివృద్ధిని సాధిస్తారు అని విద్యార్థులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు , పి. వి. ఫణి కుమార్, కాళీపట్నపు రఘు తదితరులు పాల్గొన్నారు.


## సాయిబాబా సన్నిధిలో మున్సిపల్ చైర్మన్

● వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పొందిన మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కొండపల్లి 'బి' కాలనీ వద్దగల శ్రీ షిరిడి సాయిబాబా గుడిలో శనివారం నాడు సాయిబాబాను దర్శించుకున్నారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. అత్యంత పవిత్రమైన రోజు కార్తీక మాసంలోని తొలి ఏకాదశి సందర్భంగా గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు మున్సిపల్ చైర్మన్.రాష్ట్రంలో విపత్తులు తొలగి ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలని బాబా ను వేడుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.అనంతరం గుడి ధర్మకర్తలు మున్సిపల్ చైర్మన్ ను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు రాంబాబు, జవహర్ లాల్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, నవంబర్ 1 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ కారణంగా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కొంతమంది వరద బాధితుల కోసం కూటమి ప్రభుత్వం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. గత నాలుగు రోజులుగా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి పెనుగంచిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, కర్ల వెంకట్ నారాయణ, గజ్జి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు ముళ్ల పాటి రాము చుంచు రమేష్ బాబు, కర్ల నాగేశ్వరరావు, నలమాలు శివరామకృష్ణ ప్రసాద్, నూతలపాటి కృష్ణ, ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు, నల్లపునేని కొండ, గుగులోతు రమేష్, మాదినేని వెంకట్రావు, బాడిశ మెరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంచా కోడూరు లో పడిపోయిన పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం కంచకోడూరు గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తూ తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి అవసరమైన సహాయ చర్యలు తీసుకునేలా ప్రయత్ని స్తానని భరోసా కల్పించరు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డీసీ చైర్మన్ పోతన స్వామి బీజేపీ నాయకులు కోలపల్లి రజిని, కటకం నాగమల్లేశ్వరరావు గోపి నాగ బాబు ఎన్ ఏ బేగ్ కోళ్ల నాగరాజు మునగాల భాస్కర్ బొర్రా శ్రీను తోట వేణు దూడల శివశంకర్ కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళులు అర్పించిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం కు ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు నివాళులు అర్పించారు. తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, సహకార సంఘ అధ్యక్షులు కంభంపాటి బద్రీనాథ్, శ్యామ్, సంతూర్ బాలు ఏ శ్రీరామ్ నాగు బండి రవిచంద్, వనమ శ్రీను, చక్రవర్తి, చైతన్య శ్రీను, నాగు బండి రాఘవేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కప్పలదొడ్డి లో చేనేత కార్మికులకు నిత్యవసర వస్తువులు అందజేత



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామం నందు తుఫాన్ ప్రభావంతో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు శనివారం నాడు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ వారి పర్యవేక్షణలో గ్రామంలో ఉన్న 488 చేనేత రేషన్ కార్డుదారులకు .. 50 కేజీల బియ్యం కేజీ బంగాళదుంప కేజీ ఉల్లిపాయ కేజీ పంచదార కేజీ కందిపప్పు ఒక లీటర్ ఆయిల్ తక్షణ సహాయంగా అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యక్కల మాధవి మాజీ సర్పంచ్ కట్ట మునేశ్వరరావు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**తోట్లవల్లూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన తోట్లవల్లూరులో శనివారం ఘనంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాసవి ఆలయం వద్ద జరిగిన ఈ వేడుకలలో అమరజీవి పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి, వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు తాడికొండ కృష్ణ కుమార్, తమ్మన ఉమామహేశ్వరరావు, తమ్మన వెంకట సుబ్బారావు, తాడికొండ ఉదయ సూర్య సుధాకర్, కొత్త శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, తాడికొండ హరీష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నంబూరు శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లంకలకలవగుంట డ్రైనేజీ లో తూడు తొలగింపు



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మంథా తుపాన్ నేపథ్యంలో పెడన మండలంలోని లంకల కలవగుట డ్రైనేజీ లో తూడు గుర్రపుడెక్క తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ సూచన మేరకు కమలాపురం డిసి చైర్మన్ నల్లమోతు చంద్రమోహన్ రావు నియోజకవర్గం జనసేన నాయకుడు నల్లమోతు రఘురామ్ ఆధ్వర్యంలో లంకల కలవగుంట డ్రైనేజ్ పరిధిలో ఉన్న పొలాలలో తుఫాను ముంపు నీరు తొలగించేందుకు నివారణ చర్యలు తీసుకున్నారు. అలాగే చెన్నూరు మీడియం డ్రైన్ పనులు కూడా జరిగాయని ప్రస్తుతం ఊటుకూరు డ్రైన్ పనులు జరుగుతున్నాయని నల్లమోతు వార్తా ప్రభ ప్రతినిధికి తెలిపారు

# శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి అభిషేకాలు







**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం 11వ రోజు స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు నిర్వహ ఇచ్చినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహా అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు, శనివారం భీమనివారి పేట మిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో అభిషేకా లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జాము నుండి నుండి స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అభిషేకాలు జరిగాయని ఈ సందర్భంగా వారు తెలిపారు , ముఖ్యంగా ఈరోజు స్వామివారికి ధనముతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం, నిత్యం ప్రతిరోజు సాయంకాల ప్రదోషకాలంలో ఆకాశదీప కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, స్వామివారికి నిత్యం కైంకర్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు, ప్రతిరోజు ఒక్కో ద్రవ్యముతో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ దాని యొక్క తాత్పర్యాన్ని భక్తులకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు, , భక్తులు ప్రతిరోజూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు, ,ఈ కార్యక్రమానిర్వహణ ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు, శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నకు దేవుని ఆజ్ఞ మేరకు త్వరలోనే ప్రతిష్టా కార్యక్రమాలు జరుగునున్న తరుణంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ దాత ఆకుల శ్రీనివాసరావు, శ్రీమతి రాజేశ్వరి, కుటుంబ సభ్యుల చే మూలవిరాట్ విగ్రహానికి ఒక లక్ష 1,16 రూపాయలు ఇవ్వడానికి హామీ ఇచ్చారని పూజారులు తెలిపారు.

# తుఫాను ప్రభావిత బాధితులకు కొండంత అండ కొండ బడి

● ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆదుకోంది ఆనందంగా వెళ్ళండి ● అన్ని విధాల చేయుతతో సాగనంపిన ప్రభుత్వ అధికారులు

**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గట్టువెనక కొండబడి తుఫాను ప్రభావిత బాధితులకు కొండంత అండగా నిలిచింది. స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల నుంచి తిరిగి ఇళ్లకు వెళ్ళే తుఫాను బాధితులకు, ఎన్డీయే కూటమి ప్రభుత్వం సాయం అందించి పంపిచమని తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం అనుసరించి జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా విజయవాడ వెస్ట్ తహసీల్దర్ ఇంతియాజ్ పాషా సమక్షములో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అందించిన అర్హులైన బాధితుల వివరాలు ప్రకారం కొండ బడి పునరావాస కేంద్రం లోని వారికి చేయూత అందించారు. ఒక్కొక్కరికీ రూ.1000 పరిహారం లేదా గరిష్టంగా కుటుంబానికి రూ.3000 25 కేజీల బియ్యం (మత్స్యకార / చేనేత కుటుంబాలకు మాత్రం 50 కేజీలు) లీటర్ నూనె కిలో కందిపప్పు కిలో ఉల్లిపాయలు కిలో బంగాళా దుంపలు కిలో పంచదర పంపిణీ చేశారు. ఈ సందర్భముగా బాధితులు ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు చూపిన సహకారం మరుపురానిది, తమకు ఎంతో దైర్యం ఇచ్చింది అని కొనియాడారు



# ప్రభుత్వం ఇచ్చిన జీవోలు కాగితంపైనే...!

## –కార్మికుల జీవితాల రోడ్డు పైన !

**గన్నవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా జిల్లా 9వ మహాసభ ఈ నెల 2వ తేదీ ఆదివారం గన్నవరంలో జరగనున్నాయని ఈ మహాసభలో ప్రభుత్వం ఇచ్చిన జీవోలు అమలు కాకపోవడం వల్ల కార్మికుల జీవనంలో కొనసాగుతున్న అనిశ్చితి పై ప్రధానంగా చర్చలు జరుగుతా యని ఆ సంఘం గన్నవరం మండల అధ్యక్షులు మామిడి గణేష్ అన్నారు. స్థానిక చింతపల్లి పాపారావు భవనం లో శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో పంచాయతీ కార్మికులు ప్రభుత్వం నుండి హామీ కోసం ఒక పోరాటం, దానికి జీఓ తీసుకోవడానికి మరోపోరాటం, అమలుకు జీవితకాల పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి లో గన్నవరం లో జరుగుతున్న ఈ మహాసభలో కృష్ణా జిల్లాలోని 25 మండలాల లోని 498 గ్రామ పంచాయతీల నుండి 250 మంది కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 57, 132, 142 మరియు 680లను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు వ్యతిరేకంగా ఈ చర్చలు కేంద్రీకృతమవుతాయని అన్నారు.




**అమలు కాని జీఓల సారాంశం:** జీవో-57: కనీస వేతనాల హామీ అమలు కాకపోవడం వల్ల కార్మికులు తగిన ప్రతిఫలం లేకుండా పనిచేస్తున్నారు. అనేక మండలాల్లో వేతన బకాయిలు సర్వసాధారణంగా మారాయని అన్నారు. జీవోలు-132 & 142: ఉద్యోగ భద్రత, పెన్షన్ మరియు ప్రావిడెంట్ ఫండ్ వంటి సామాజిక భద్రతా చట్టం అందించే ఈ ఉత్తర్వులు అమలు కాకపోవడం, కార్మికులను శాశ్వత అనిశ్చితిలో నెట్టివేసిందని అన్నారు. జీవో-680: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు నిర్దేశించిన ఈ జీవో అమలు కాకపోవడం వల్ల, విషపదార్థాలతో పనిచేసే వారి జీవితాలు నేరుగా ప్రమాదంలో పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటుగా గత మహాసభ నుండి నేటి వరకు జరిగిన కార్యకలాపాలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని. ఈ మహాసభకు రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని అన్నారు. సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బి. తాతబ్బాయి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి వస్తున్న పంచాయతీ కార్మికులకు వివిధ ప్రజా సంఘాల సహకారంతో అన్నిరకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌలు రైతు సంఘం గన్నవరం మండల కార్యదర్శి కైలే ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

# లేడీ యాంప్తిల్ కళాశాలలో ఆన్ ద జాబ్ ట్రైనింగ్...



**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఒకేషనల్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ శనివారం నుండీ ప్రారంభం అయ్యింది. అకౌంటింగ్ అండ్ టాక్సషన్ విద్యార్థులకు కృష్ణా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, స్టేట్ టాక్స్ ఆఫీస్ , ఆఫీస్ అసిస్టెంట్ షిప్ విద్యార్థులకు మండల పరిషత్ కార్యాలయం, ఎస్సి కార్పొరేషన్, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు జిల్లా పరిషత్, బిసి కార్పొరేషన్ మరియు ఎంఎల్టీ, ఎంపీహెచ్డబ్ల్యు విద్యార్థులకు వివిధ పిహెచ్సి లలో శిక్షణ నవంబర్ 1 నుండీ డిసెంబర్ 31 వరకు జరుగుతుంది అని ప్రిన్సిపాల్ పి లక్ష్మి తెలిపారు. మొదటిరోజు కృష్ణా జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సీఈవో ఎ శ్యాం మనోహర్ జనరల్ మేనేజర్ బి ఎల్. చంద్రశేఖర్ విద్యార్థులు కు కార్యక్రమం పైన అవగాహనా కల్పించారు. సీఈవో శ్యాం మనోహర్ మాట్లాడుతూ ఒకేషనల్ విద్యార్థులకు తరగతి నాలుగు గోడలు మధ్యలో కాకుండ కొన్ని రోజులు వారి కోర్సులు కు సంబందించిన క్షేత్ర స్థాయి లొ శిక్షణ ఎంతో ఉపయోగం అన్నారు. రెండు నెలలు పాటు జరిగే ఈ కార్యక్రమం తమ పలు శాఖలలో షెడ్యూల్ ఇవ్వడం జరుగుతుంది అని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం లొ అధ్యాపకులు లంకిశెట్టి హరనాధ్ బాబు, మున్వర్ ,శిరీష తదితరులు పాల్గొన్నారు

# ఖాళీ స్థలాల యాజమాన్యాలు ఈనెల 25 లోపు పన్ను చెల్లించాలి - కమిషనర్ సుధాకర్



**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** నగరంలోని వివిధ మార్గాల ద్వారా ఆదాయ వనరులు సమకూర్చుకొని కాకినాడ నగరపాలక సంస్థను రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ కె.టి. సుధాకర్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన శానిటేషన్ సర్కిల్-1 పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, వైద్యనగర్ ప్రాంతాల్లో పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఎన్ఎంసిఎల్ రోడ్‌లోని కల్వర్టును పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ, "కాకినాడలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. ఆయా యజమానులు నవంబర్ 25 లోపు పన్నులు చెల్లించాలని,. ఆ గడువు నాటికి చెల్లించనట్లయితే, ఆ స్థలాలను ప్రభుత్వానికి 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అలాగే నగరంలోని చాలా ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆ చెత్తను తొలగించి కాలనీల అభివృద్ధి దిశగా చర్యలు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య - మందా జక్రధరరావు(జక్రి)

-కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మైలవరం మండల కోటి సంతకాల ఇన్చార్జి మందా జక్రధరరావు







**మైలవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలని కూటమి పాలకులు తీసుకున్న నిర్ణయం దుర్మార్గమని వైసీపీ మైలవరం మండల కోటి సంతకాల ఇన్చార్జి, జి.కొండూరు మండలం జడ్పిటిసి సభ్యులు,పార్టీ సీనియర్ నాయకులు మందా జక్రధరరావు అన్నారు.మాజీ మంత్రి స్థానిక నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్ ఆదేశాల మేరకు మైలవరం పట్టణంలోని ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ వద్ద పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మందా జక్రధరరావు(జక్రి) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్రి మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ విషయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నా రు. ప్రైవేటీకరణ విషయంలో ప్రజల్లో వచ్చిన ఆగ్రహాన్ని కోటి సంతకాల రూపంలో సేకరించి గవర్నర్ అందజేయనున్నట్లు క్రధరరావు వెల్లడిం చారు. మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి పి పి విధానంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు వైద్య విద్యకు దూరం అవుతున్నారని జక్రి ఆవేదన వ్యక్తంచేశారు.మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాన్ని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారని,ఇటువంటి పాలకులకు భవిష్యత్ లో గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రైవేటీకరణ విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కోటి సంతకాల సేకరణ లో ప్రజాస్పందన బాగుందని సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రవాస ఆంధ్రులు డాక్టర్ లకిరెడ్డి హనిమి రెడ్డి నుంచి సంతకం సేకరించారు.

**పొట్టి శ్రీరాములు కి ఘనంగా నివాళులర్పించిన వైసీపీ నేతలు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ హెచ్ ఆర్ కాంప్లెక్స్ వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు,వైసీపీ సీనియర్ నాయకులు నాగులూరి దుర్గాప్రసాద్, మైలవరం నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు పసుపులేటి రమేష్,ఎన్టీఆర్ జిల్లా నాయకులు పెండెం రాజేంద్రప్రసాద్,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొలువుదీరిన జయలక్ష్మీ సొసైటీ పాలకవర్గం

## –ప్రమాణ స్వీకారం చేయించిన శాసనసభ్యులు కాగిత



**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెడన జయలక్ష్మిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఏసి ఎస్ ) త్రిసభ్య పాలకవర్గ అధ్యక్షుడు గా యర్ర పోతునాగేశ్వరావు సభ్యులుగా బూసం డొలంబ కూనపరెడ్డి రంగయ్య నాయుడు లతో కూడిన పాలకవర్గం శనివారం నాడు కొలువు దీరింది. వీరిచేత ఎంఎల్ఏ కాగిత కృష్ణప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం జరిగిన సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని అధికారులకు హితవు పలికారు. కూటమి నాయకుల సహకారంతోనే నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్ళుతున్నామని అన్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రైతుల సంక్షేమ పథకాలను అందించడంలో చరిత్ర కలిగిందని అన్నారు కృష్ణాజిల్లా లోనే సామర్థ్యం కలిగిన సంఘంగా గుర్తింపు పొందిందని అన్నారు పాలకవర్గ అధ్యక్షుడుగా వున్న యర్రపోతునాగేశ్వరావు సంఘాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని కోరారు. రాజకీయంగా నాకు మంచి అవకాశాలను కల్పించిన సంఘం జయలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అని అన్నారు. ప్రజా ఆకాంక్ష తోనే కుటమి ప్రభుత్వం ఏర్పాటుజరిగిందన్నారు.రైతు లకు ఇబ్బందులు సృష్టిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. జనసేన నాయకులు వికృతి శ్రీను పట్టణ టీడీపీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య అబ్దుల్ ఖయ్యాం(హన్ను) చందన నారాయణరావు కౌన్సిలర్ మట్టా శివ పావని నియోజకవర్గ జనసేన నాయకుడు నల్లమోతు రఘురామ్ టీడీపీ నాయకులు కమ్మగంటి వెంకటేశ్వరావు సహకార సంఘ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు జన్యావుల రామాంజనేయులు సంఘ సీఈవో మట్టా రవి ఇతర సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక

**మైలవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** జాతీయస్థాయిలో నిర్వహించే అఖిల భారతీయ విశ్వవిద్యాలయాల మహిళా , పురుషుల ఫెన్సింగ్ పోటీలకు మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి 7గురు క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి శుక్రవారం తెలిపారు. విశ్వ విద్యాలయ పరిధిలో నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ అంతర కళాశాలల ఫెన్సింగ్ పోటీలలో మైలవరం కళాశాల నుంచి పాల్గొన్న క్రీడాకారులు తమ మెరుగైన ప్రతిభను కనబరిచి కృష్ణా విశ్వ విద్యాలయం తరపున పంజాబ్ , అమృత్సర్ లో గురునానక్ దేవ్ యూనివర్సిటీ లో నవంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే అఖిలభారత పెన్సింగ్ పోటీలకు ఐదుగురు పురుషులు,ఇద్దరు మహిళా క్రీడాకారు లు ఈ పోటీలకు ఎంపికం కావడం జరిగిందన్నా రు. వీరి ఎంపికలో కీలకపాత్ర వహించి వారికి పాఠశాలస్థాయి నుంచి మంచి తర్ఫీదునిచ్చిన ఎల్ హెచ్ ఆర్ ప్రభుత్వ హై స్కూల్ పి.డి మరియు వీర్లపాడు ఎఫ్ఎసి ఎంఈవో వెంకయ్య పాత్ర ఎంతగానో ఉందని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఎంపికైన వారిలో బీఎస్సీ నుంచి హారిక , లీలా పద్మజాలు మహిళా విభాగంలో ఎంపిక కాగా బిఏ చదువుతున్న సీతయ్య , వెంకటరత్నం లు , బీఎస్సీ చదువుతున్న హబీబుల్లా , సాంబశివరావు మరియు దుర్గాప్రసాదులు ఎంపిక కావడం జరిగిందన్నారు. వీరందరూ జాతీయస్థాయిలో కూడా మంచి క్రీడా ప్రతిభను కనపరచాలని కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు ఆకాంక్షించారు. క్రీడాకారులకు తమ తమ అభినందనలు తెలియజేశారు.



# చౌకధరల దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్





**మైలవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో రెండు చౌక ధరల దుకాణాలను స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం ప్రారంభించారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రజలకు నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు 5వ నెంబరు దుకాణం తమ్మిశెట్టి రజని కి , 43వ దుకాణాన్ని పాకలపాటి పార్వతికి ప్రభుత్వం కేటాయించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

**ఎల్.ఓ.సి అందజేత:** మైలవరం మండలంలోని మొర్సుమిల్లి గ్రామానికి చెందిన గొల్లపూడి నాగేశ్వరరావుకు వైద్య చికిత్సల నిమిత్తం లెటర్ ఆఫ్ క్రెడిట్ ను కూడా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శనివారం మైలవరంలో అందజేశారు.

# నవంబర్ 16న విశ్వబ్రాహ్మణ వన సమారాదన

**పెనుగంచిప్రోలు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** వన సమారాధన నియోజకవర్గ స్థాయి లో జరుపుటకు శనివారం పెనుగంచిప్రోలు లో పోలీస్ స్టేషన్ వెనుక వున్న కల్లూరి కేశవాచారి ఇంటి వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల 16వ తారీకు నియోజకవర్గం స్థాయిలో షేర్ మహమ్మద్ పేట అడ్డరోడ్ మామిడి తోటల్లో వన సమారాధనకు మరియు మండల గ్రామ కమిటీలు ఏర్పాటుకు చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర జిల్లా మండల నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు - మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కొనియాడారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ.విద్యా సాగర్ నాయుడు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ , డిఆర్ఓ చంద్ర శేఖర రావు తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పునాది వేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు ఆయన నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు

## మత్స్యకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**పెనుగంచిప్రోలు, నవంబర్ 1 (వార్తాప్రభ) :** మెంథా తుఫాన్ ప్రభావంతో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల మేరకు శనివారం ముచ్చింతల గ్రామంలో మత్స్యకారులకు నిత్యావసర సరుకులతో పాటు 50 కేజీల బియ్యం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతి లక్ష్మీ, ఈ ఆర్ ఓ, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్, మాజీ ఎంపిపి సీపీఐ నాయకులు పొన్నంనరసింహారావు,నీటి సంఘం అధ్యక్షుడు పద్మాల వెంకటేశ్వరరావు,టీడీపీ గ్రామ అధ్యక్షులు నాలజల రామ రావు ( రాజు) తదితరులు, మత్స్యకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కవులూరులో ముమ్మరంగా పారిశుధ్య పనులు

- కార్యదర్శి సరోజబాయి పర్యవేక్షణలో జరుగుతున్న పారిశుధ్య పనులు





**జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామం లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ సర్పంచ్ మరియమ్మ, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయితీ కార్యదర్శి సరోజబాయి పర్యవేక్షణలో శుక్రవారం డ్రైనేజీలలో పూడికను తొలగించడం,దోమల నివారణ చర్యల్లో భాగంగా నిల్వవున్న మురుగునీటిపై బ్లీచింగ్ చెల్లించడం వంటి పారిశుధ్య పనులు జరుగుతున్నాయి.గ్రామంలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని బయటకు పంపించే పనులు చేపట్టారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శి సరోజ బాయి గ్రామ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు వైఎస్ఆర్సిపి నివాళులు



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాధనకై ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు కు కొండపల్లి వైఎస్ఆర్సిపి ఆధ్వర్యం లో నివాళులు అర్పించారు.కొండపల్లి వాసవి కళ్యాణ మండపం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు 60 రోజుల పాటు ఆమరణ నిరాహారదీక్ష చేసి తెలుగు వారికి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చారనితెలిపారు. ఆయనను స్మరించుకోవటం తెలుగు వారందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు పోరంకి శ్రీనివాసరాజు,జిల్లా అధికార ప్రతినిధి మరియు కొండపల్లి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిక్కిలి శరభయ్య ,కౌన్సిలర్ బాడిశ నాగరాజ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం 20 వేల కోట్ల పై మాటే

- పెడన నియోజకవర్గంలో పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి వెల్లడి
- జన నష్టం జరగనందుకు చంద్రబాబును మెచ్చుకున్న పీసీసీ చీఫ్





**పెడన,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి శనివారం పెడన నియోజకవర్గంలోని బంటుమిల్లి సాతులూరు గ్రామంలో పర్యటించారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శొంఠి నాగరాజు ఆహ్వానం మేరకు ఆమె ఇక్కడకు వచ్చారు..మొంథా తుఫాను వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించారు. తుఫాను కారణంగా పంటల నష్టాన్ని షర్మిలా రెడ్డి స్వయంగా చూసారు. తుఫాను రైతుల జీవితాలను పూర్తిగా తుడిచేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ ఎక్కడ చూసినా పంటలు నేలమట్టం అయ్యాయని ప్రభుత్వం మాత్రం నష్టాన్ని దాచిపెడుతోందని ఆరోపించారు. జననష్టం సంభవించకుండా మాత్రం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నందుకు ఆమె హర్షం ప్రకటించారు. ప్రభుత్వ అంచనా ప్రకారం వ్యవసాయానికి కేవలం 800 కోట్ల నష్టం జరిగినట్లు చెప్పడం అవాస్తవమని నేలమీద పరిస్థితులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంచనా ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 నుంచి 22 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అందులో వరి పంట 13 లక్షల ఎకరాలు ప్రత్తి 3 లక్షల ఎకరాలు వేరుశెనగ 1.5 లక్షల ఎకరాలు మొక్కజొన్న 2.5 లక్షల ఎకరాల్లో పూర్తిగా నాశనం అయ్యాయని వివరించారు. మొత్తం నష్టం దాదాపు 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని భావించి ఉద్దేశపూర్వకంగా నష్టాన్ని తక్కువ చేసి చూపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు. రైతు సమస్యలపై ప్రధాని మోడీ గారు నోరు విప్పరని ఆమె అన్నారు. మోడీ గారు రాష్ట్రానికి వస్తారు ఫోటోలు దిగుతారు కానీ రైతుల సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడరని ఆమె మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన మద్దతుతోనే బీజేపీ నిలబడుతున్నా రైతుల సమస్యలపై మాత్రం మోడీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రైతు భీమా పథకం అంశంపై కూడా షర్మిలా రెడ్డి ప్రభుత్వాన్ని ఆడుకున్నారు. గత వైఎస్సార్సీపీ పాలనలో మూడు సంవత్సరాలు ఉచిత పంట భీమా అమలు చేయలేదని ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా రైతులకు ఉచిత భీమా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 80 లక్షల మంది రైతులు ఉన్నా కేవలం 6 లక్షల మంది మాత్రమే భీమా పొందారని మిగతా రైతులు అధిక ప్రీమియం కారణంగా దూరమవుతున్నారని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున వైఎస్ షర్మిలా రెడ్డి పలు డిమాండ్లు చేశారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ గ్రౌండ్ లెవెల్లో వాస్తవ అంచనాలు చేయాలని ప్రతి రైతుకీ ఎకరాకు 25 వేలు పరిహారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం మొంథా తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించి జరిగిన నష్టాన్ని భరించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 80 లక్షల మంది రైతులకు ఉచిత పంట భీమా పథకం వెంటనే అమలు చేయాలని, రైతులు కట్టే ప్రీమియాన్ని కూడా ప్రభుత్వం భరించాలని ఆమె పేర్కొన్నారు. పెడన నియోజకవర్గ ఇంచార్జి శొంఠి నాగరాజు మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా పెడన రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, ప్రతి రైతు కష్టానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ పర్యటన సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి శొంఠి నాగరాజు తుఫాన్ బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు.వీరితోపాటు మాజీ ఎంపీ జేడీ శీలం ఇతర నాయకులు వున్నారు.

## నూజివీడు మండలంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ దాడులు





**నూజివీడు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** నూజివీడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ బి. శ్రీలత, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నాగ ప్రభు కుమార్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు, నూజివీడు మండ లం రావిచెర్ల గ్రామంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా దుడిగల శ్రీనివాసరావును అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 5 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదే దాడిలో భాగంగా, ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వై.వి. ఎన్.యస్. ప్రభు కుమార్, సిబ్బంది రావిచర్ల గ్రామంలో మేతుకుమల్లి వెంకటేశ్వరరావు వద్ద నుండి కూడా 5 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అతని పై కూడా కేసు నమోదు చేశారు. అనంతరం రావిచర్ల గ్రామానికి చెందిన మరీదు మల్లికార్జునరావు, యార్లగడ్డ కృష్ణ, దుడిగల శ్రీనివాసరావులను నేరస్తులను నూజివీడు తహసిల్దార్ ఎదుట హాజరుపరచగా, వారికి ఒక సంవత్సరం కాలపరిమితితో ?1,00, 000/- విలువ గల బైండ్ ఓవర్ బాండ్ విధించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో భద్రు మాట్లాడుతూ, ఈ ఒక సంవత్సర కాలపరిమితి లోపు మళ్లీ ఎక్సైజ్ నేరాలకు పాల్పడిన ట్లయితే వారికి రూ.1,00,000/- జరిమానా విధించబడటంతో పాటు, ప్రభుత్వ పథకాల నుండి కూడా అర్హత రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. అనంతరం నూజివీడు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య మాట్లాడుతూ స్టేషన్ పరిధిలోని మద్యం షాపుల్లో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా రసాయన పరీక్షల నిమిత్తం బాటిల్స్ను శాంపిల్గా తీసుకున్నామని తెలిపారు. "ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ను అన్ని షాపుల్లో ఇన్స్టాల్ చేయించి, విక్రయ ప్రక్రియను పూర్తిగా స్కాన్ విధానంలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రతి మద్యం సీసాపై ముద్రించిన క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా వినియోగదారులు మద్యం నాణ్యత, తయారీ వివరాలు మరియు లైసెన్స్ యొక్క చెల్లుబాటు స్థితిని సులభంగా తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ఇది నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడమే కాకుండా పారదర్శకతను పెంపొందిస్తుందని చెప్పారు. అమలు చేయని షాపులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించిన ఆయన, వినియోగదారులు కూడా ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా స్కాన్ చేసి మద్యం కొనుగోలు చేయడం ద్వారా నాణ్యమైన మద్యం పొందగలరని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, డెమో కార్యక్రమాలు మరియు పబ్లిక్ అవగాహన ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూడా, నకిలీ మద్యం గమనించిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 9440902462 కు సమాచారం ఇవ్వాలని వినియోగదారులకు సూచించారు.

## అంగరంగ వైభవంగా మాజీ మంత్రి వనమా జన్మదిన వేడుకలు

-వాడ వాడల అంబరానంటిన సంబురాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కొత్తగూడెం, మాజీమంత్రి, కొత్తగూడెం టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో జరిగాయి. శనివారం ఆయన జన్మదిన పురస్కరించుకొని తన స్వగ్రామం పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి అనుగ్రహం పొంది, వేద పండితులు ఆశీర్వాదాన్ని అందజేశారు. కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వనమాకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచ లోని ఆయన స్వగృహంలో వనమా పుట్టినరోజు సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ వార్డులో, గ్రామాల్లో స్వచ్ఛందంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేకులు కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా వనమా పుట్టినరోజు సంబురాలతో కోలాహలంగా కనపడింది. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాత పాల్వంచ లోని మాజీ మంత్రి వనమా ఇంటికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, పూల మాలలు, బొకేలు అందించి శాలువాలతో వనమా దంపతులను సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. తమ నాయకుడి శుభాకాంక్షలు చెప్పిన ప్రతి ఒక్కరు సంతోషాల్లో మునిగిపోయారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వనమా స్వగృహానికి వెల్లువలా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో పండుగ వాతావరణం నెలకొనడం చూస్తుంటే వనమా కుటుంబానికి ప్రజలతో



ఎలాంటి అనుబంధం ఏర్పడిందో అర్థమవుతుంది. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఊహించని విధంగా తన ఇంటికి వచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలతో చూపించిన అనురాగం, ఆప్యాయత లను చూసి పొంగిపోయిన అయన కళ్ళలో ఆనంద భాష్పాలతో నిండాయి. మాజీ మంత్రి వనమా కుటుంబ సభ్యులు సంతోషసాగరంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఆశీస్సులతో, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో కొత్తగూడెం నియోజకవర్గంలో బిఆర్ఎస్ ను బలోపేతం చేయడానికి తన వంతు నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. అలాగే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని పుట్టినరోజు సందర్భంగా మరోసారి పునరుద్ధరించారు. నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో కేక్ లు కట్ చేసి, సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, బాణాసంచా కాల్చి వనమా పుట్టినరోజు వేడుకలను పార్టీ క్యాడర్, అభిమానులు ఘనంగా నిర్వహించారు.

## లారీ ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**ఇబ్రహీంపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కొండపల్లి ఇండస్ట్రీ పార్క్ వద్ద లారీని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. లభించిన సమాచారం ప్రకారం ఖాళీ గ్యాస్ సిలెండర్ల లారీ మలుపు తిరుగుతున్న సమయంలో విజయవాడ నుండి మైలవరం వెళ్తున్నా ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది.బస్ లో ప్రయాణికులకు స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి. పోలీసులు క్రేన్ సహాయంతో బస్సులో లారీలు పక్కకు తొలగించారు.




## పల్లగిరి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు

-ఎంపీ కేశినేని చిన్ని,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

- ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేసిన నేతలు



**నందిగామ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని పల్లగిరి గ్రామం సెంటర్ వద్ద శనివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు, మహానటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ %-%"నందమూరి తారక రామారావు ఆంధ్రుల గర్వకారణం.ఆయన ప్రజా నాయకత్వం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధతే తెలుగు దేశం పార్టీకి ప్రేరణ" అని పేర్కొన్నారు. ఆయన కలల రాష్ట్రం నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు."ఎన్టీఆర్ ఇచ్చిన ఆత్మగౌరవ భావన ప్రతి తెలుగు మనిషిలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఆయన ఆలోచనలు, ప్రజల పట్ల ప్రేమ మాకు మార్గదర్శకం" అని అన్నారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు ఎంపీ ఎమ్మెల్యే పింఛను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, వివిధ హోదాల చైర్మన్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్,వివిధ హోదాల డైరెక్టర్లు,కూటమి నేతలు, గ్రామ ప్రజలు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించారు.పూలదండలు, జయజయధ్వానాలతో కార్యక్రమ స్థలం ఉత్సాహంగా మారింది.

## సీపీఐ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,నవంబర్ 1 (వార్తాప్రభ) :** సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలోని భవాని రైస్ మిల్ నందు ఏఐటీయూసీ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులకు సభ్యత్వం రసీదులను సిపిఐ నాయకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు, సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి వీర హనుమంతరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు , సీపీఐ సీనియర్ నాయకులు భాగం శేషా భూషణం, సుజాతనగర్ టౌన్ కార్యదర్శి బొడ్డు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నూతన చిత్రం ఇట్లు ఎదవ



**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మచిలీపట్నం లో ఇట్లు ఎదవ చిత్ర యూనిట్ రాజాగారి సెంటర్ సిరి కళ్యాణమండపం లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా దర్శకుడు, కథానాయకుడు త్రినాధ్ కటారి మాట్లాడుతూ మచిలీపట్నం లో షూటింగ్ పూర్తి చేసుకొని నవంబర్ 21 సినిమా థియేటర్ లో రిలీస్ కానుందని అన్నారు. సినిమాకు ఆర్పి పట్నాయక్ సంగీతం సమకూర్చారని అన్నారు. తండ్రి ,కూతురు మధ్య ఉన్న ప్రేమ కథాంశంగా కొనసాగనంది.. ఈ సినిమాలో కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ తో ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. కథానాయకుడు, కథానాయకి డెబ్యూ మూవీతో తెలుగు సినిమాకు పరిచయం కానున్నారు. పక్కింటి తెలుగు అమ్మాయి గా సాహితీ అవాంఛ చక్కటి నటనను కనపరిచిందన్నారు. ఈ సినిమాలో మచిలీపట్నం కు చెందిన 14 మంది కొత్తవారికి అవకాశాన్ని ఇచ్చారు. ప్రేక్షకులందరూ సినిమాను ఆదరించాలని దర్శకుడు కటారి కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బళ్లారి శంకర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మల్లి, లైన్ ప్రొడ్యూసర్ బృందావన్ కేతిరెడ్డి, డి ఓ బి జగదీష్ చీకటి, ఎడిటర్ ఉద్దవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన వి.కృపా కుమార్ ను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరిస్తున్న మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు, సభ్యులు

-జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :

## కూటమి పాలనలోనే అభివృద్ధి ,సంక్షేమం సాధ్యం

- ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలోఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)




**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పేదలు, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులకు ఆర్థిక భరోసానిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేస్తుందని, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శనివారం పశ్చిమ నియోజకవర్గం 55 వ డివిజన్ వించిపేట లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ టీడీపీ, బీజేపీ,జనసేన శ్రేణులతో కలిసి ఎంపీ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ లో కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు . ప్రతినెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటికి సచివాలయ సిబ్బంది వెళ్లి పెన్షన్లను అందజేస్తున్నారని సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో,కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుందని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా తల్లికి వందనం, 3 గ్యాస్ సిలిండర్లు,శ్రీ శక్తి ఉచిత బస్సు సౌకర్యాలను కల్పించిందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో పెన్షన్లను అధిక మొత్తం ఇస్తూ అభివృద్ధి ,సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు.లబ్ధిదారులకు పెన్షన్లను అందజేసి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ స్టేట్ జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఫతావుల్లా, తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, 55 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మొహమ్మద్ జాహిద్ , కూటమి నేతలు ధనేకుల వెంకట సుబ్బారావు, పాల మాధవ్, వడ్డాది రమణ, వడ్డాది నరేష్, అమానుల్లా,తారిఖ్ అజీజ్, తాజుద్దీన్,సుకాసి కిరణ్, సుకాసి సరిత, సూర్య దుర్గ,సోలంకి రాజు, కామ దేవరాజు, సోము వెంకటేశ్వర్లు, ధీటి ప్రభుదాస్,కొప్పుల గంగాధర్, రేగళ్ల లక్ష్మణరావు, వేంపలి గౌరీ శంకర్,దాడి మురళి కృష్ణ, గడ్డిపాటి కిరణ్ ,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు నజియా భాను, జ్యోత్స్న ప్రియ , తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ పిఎస్ అధ్యక్షుడుగా గోడి భాస్కరరావు



**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** క్రిస్టియన్ రైట్స్ ప్రొడక్షన్ సమితి కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా కాకినాడకు చెందిన దైవ జనులు పాస్టర్ గోడి భాస్కరరావు నియమితుల య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమం కోసం ఏర్పడిన సిఆర్పిఎస్ సంస్థ తనను కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం చాలా ఆనందంగా ఉందని దీనికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలు



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ 51 వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమం భవానిపురం లక్ష్మీ నగర్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కూటమి నేతలతో కలిసి పాల్గొని కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు , అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు మాధురి లావణ్య, మైలవరపు రత్న కుమారి దుర్గారావు , టీడీపీ నేత మైలవరపు కృష్ణ,జనసేన నేతలు మల్లెపు విజయలక్ష్మి , తిరుపతి అనూష, వేంపలి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## నూజివీడు బెతెస్డా కీర్తి కిరీటంలో మరో ఆణిముత్యం

- జిల్లా స్థాయి బాడ్మింటన్ (షటిల్) పోటీలకు బెతెస్డా విద్యార్థిని ఎంపిక



**నూజివీడు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** నూజివీడులోని బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్ క్రీడా రంగంలో మరో అద్భుత విజయాన్ని సాధించింది. పాఠశాల నుంచి 8వ తరగతి చదువుతున్న ప్రజాపతి శివాని డివిజన్ స్థాయి అండర్-14 బాడ్మింటన్ (షటిల్) పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైంది. 2025 అక్టోబర్ 31వ తేదీన విసన్నపేట సమీపంలోని నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన డివిజన్ స్థాయి టోర్నమెంట్‌లో శివాని పాల్గొని మొదటి స్థానాన్ని దక్కించుకుని విజేతగా నిలిచింది. తన క్రీడా నైపుణ్యానికి తిరుగులేదని నిరూపించింది. డివిజన్ స్థాయిలో సత్తా చాటిన ప్రజాపతి శివాని రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో బెతెస్డా పాఠశాల తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ అపూర్వ విజయానికిగాను బెతెస్డా ఇంటిగ్రేటెడ్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం శివానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. జిల్లా స్థాయిలో కూడా విజయకేతనం ఎగురవేయాలని వారు ఆకాంక్షించారు.

# అమ్మకాలు ఘనం... చర్యలు శూన్యం

- విచ్చలవిడిగా మద్యం లూజు విక్రయాలు
- ఎక్సైజ్ అధికారుల తీరుపై అనుమానాలు






**కాకినాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కాకినాడ నగరంలో మద్యం ఏరులై పారుతుంది.... దీనిపై పత్రికల్లో వార్తా కథనాలు వెలువడుతున్నా.... సౌత్ ఎక్సైజ్ అధికారులకు పట్టడం లేదు. ఎవరి మట్టుకు వారు దున్నపోతు మీద వాన చందంగా వ్యవహరిస్తూ తమ కర్తవ్యాన్ని సైతం మర్చిపోతున్నారు. దీంతో నగర ప్రజల్లో అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సామన్య ప్రజలకు కనబడే మద్యం వ్యాపారుల లూజు విక్రయాలు అధికారులకి కనపడక పోవడం విడ్డూరం. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే నగదును నెల నెలా ప్రభుత్వం నుంచి వేలకు వేలు జీతాలు తీసుకుంటూ తమ విధి నిర్వహణను ప్రక్కన పెట్టి నిస్సిగ్గుగా జీవనం సాగిస్తున్న సౌత్ ఎక్సైజ్ అధికారులు తీరు శోచనీయం.దీని బట్టి మద్యం వ్యాపారుల నుంచి ఎక్సైజ్ అధికారులు ఏస్థాయిలో లంచాలు తీసుకొంటున్నారో అవగతం అవుతుంది. కాకినాడ నగరంలో ఏ మద్యం షాపులు వద్ద చూచినా ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా లూజు విక్రయాలు, షాపుల వద్ద కూర్చుని మద్యం సేవించడం ఇవన్నీ బహిరంగానే జరుగుతున్నాయి. సామాన్య ప్రజలకు కనబడే ఈ చిత్రాలు ఎక్సైజ్ అధికారులకు కనబడటంలేదు. వార్తాపత్రికల్లో ప్రచురితమైన కథనాలు చూపి వాటిని కూడా సొమ్ము చేసుకుంటున్నారనే అనుమతులు రేకెత్తుతున్నాయి.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి అవినీతి సొమ్ముకు అలవాటు పడి మద్యం షాపులపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్న పర్యవేక్షణ అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. లేని పక్షాన ప్రజల్లో చులకనగా మారే అవకాశం ఉంది.

# చేజర్ల లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ





**చేజర్ల,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు సూచనలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం మండల కేంద్రమైన చేజర్ల గ్రామ పంచాయతీలో శనివారం నెల్లూరు జిల్లా టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచల్ రెడ్డి తెలుగు యువత నాయకులు రావి కృష్ణారెడ్డి చేజర్ల పెద్ద చెరువు చైర్మన్ అరవ గోపిరెడ్డి ఐటీడీపీ మండల ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ అహ్మద్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటరమణారెడ్డి మైనారిటీ నాయకులు షేక్ దావూద్ పింఛన్లు అలాగే ఎస్సీ సెల్ నాయకుడు సోమవరపు హజరత్ సొసైటీ అధ్యక్షులు వీర రాఘవరెడ్డి పంచాయతీ కార్యదర్శి శీనయ్య పింఛన్లు పంపిణీ చేశారు.అలాగే ఈ సందర్భంగా టిడిపి మండల ఎస్సీ సెల్ నాయకులు సోమవరపు హజరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 నుంచి 4000 పించను పెంచి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు.అలాగే లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వారి ఇంటికి వెళ్లి అధికారులు నాయకులు అందించడం జరుగుతుందని తెలిపారు.

# పి సత్యవతికి 2025 శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అవార్డు





**ఏలూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** గుప్తా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సంవత్సరం 2025 లో శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అవార్డుకు గుంటూరు జిల్లా కొలకలూరు గ్రామీణ ప్రాంతానికి చెందిన పి సత్యవతి ని ఎంపిక చేసినట్లు గుప్తా ఫౌండేషన్ అధినేత మడు పల్లి మోహన్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ గుప్తా మాట్లాడుతూ పేదలకు ఆర్థికంగా నగదు సపోర్టుతో పాటు ఆరోగ్య సంబంధిత విషయంలోనూ బాధ్యతగా ఫౌండేషన్ సేవలందిస్తుంది అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ లో డయాలసిస్ పేషెంట్లకు సేవలు అందించేందుకు 15 లక్షల రూపాయలు విరాళం ఇచ్చామని తెలిపారు అదేవిధంగా నగరంలోను వీధి ప్రాంతాల్లోనూ వందలాదిమంది నిరుపేద కుటుంబాలకు ఎంతో సహాయ సేవలు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా ఏలూరు నగరంలోని గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద తల సేమియా బ్లాక్ నిర్మాణం కోసం 60 లక్షల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 15 మంది నిరుపేదలకు చెందిన ఒక్కొక్కరికి అందజేసినట్టు తెలిపారు. అంతేకాకుండా నిరుపేద విద్యార్థులకు ఇంజనీరింగ్ చదివేందుకు ఆర్థిక సహాయం కింద ?2,50,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశా మన్నారు. ద్వారకా తిరుమలలో ఉన్న హాస్పిటల్ కి వికలాంగుల సహాయార్థం 2025 సంవత్సరంలో వికలాంగులకు 8 లక్షల 69 వేల రూపాయలు అందజేశామన్నారు. ఇదిలా ఉండగా శ్రీ కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం అవార్డునకు గాను ఎంపికైన పి సత్యవతికి అవార్డు తోపాటు 3 లక్షల రూపాయలు నగదు పురస్కారం కూడా అందజే స్తున్నట్లు గుప్తా ఫౌండేషన్ అధినేత మోహన్ గుప్తా తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మడిపల్లి మోహన్ గుప్తాకు 80 పుట్టినరోజు వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు మండలంలోని శ్రీ పర్రు గ్రామంలో ఉన్న తమ స్థలంలో గ్రామస్తుల కోసం కళ్యాణ మండపం నిర్మించేందుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని శ్రీపర్రు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## బోశెట్టి సింధు వివాహ వేడుకల్లో పాల్గొన్న వై సి పి నేత దేవినేని అవినాష్




**పెనుగంచిప్రోలు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున వున్న వసంత విహార్ గార్డెన్స్ నందు నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగ అధ్యక్షులు అనిగండ్లపాడు గ్రామం కు చెందిన బోశెట్టి జ్యోతి-బ్రహ్మం కుమార్తె సింధు వివాహ వేడుకకు ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల చల్లారావు తో కలిసి నూతన వధూవరులను అక్షింతలు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆశీర్వదించారు. అదేవిధంగా పెనుగంచిప్రోలు గ్రామం స్నేహ గార్డెన్స్ నందు చాదరాసుపల్లి మధు-సూదన్ రావు-బసవమ్మ కుమారుడు సాయి వివాహ వేడుకకు ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ల చల్లారావు తో కలిసి నూతన వధూవరులను అక్షింతలు వేసి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆశీర్వదించారు. వీరి వెంట రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మార్క పూడి గాంధి,వై ఎస్ ఆర్ సి పి.ఎస్ సి విభాగం రాష్ట్ర కార్యదర్శి కన్నమాల శామ్యూల్,బీసీ విభాగం బత్తుల రామారావు తదితరులు వున్నారు..

## మొంథా తుఫాన్ లో సేవలకు ఎమ్మెల్యే పంతం ను అభినందించిన సీఎం చంద్రబాబు




**కాకినాడ రూరల్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పాల్గొని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉత్తమ సేవలందించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ కి సైక్లోన్ సర్టిఫికేట్ ,మెమెంటో అందజేశారు.తుఫాన్ సమయంలో పంతం చేసిన ప్రజా సేవా కార్యక్రమాలు చూచిన సీఎం చంద్రబాబు పంతం ను ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఘనంగా టీడీపీ నేత బెవర శ్రీనివాసరావు కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుక



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** టీడీపీ నాయకులు, నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షుడు బెవర శ్రీనివాసరావు కుమార్తె కీర్తి, నీలోక్ ల వివాహ నిశ్చితార్థ వేడుక శనివారం చిట్టినగర్ లోని నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఎమ్మెల్యే సుజనా చౌదరి పొలిటికల్ సెక్రటరీ నంబూరి నరసింహారావు, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు ,అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, కూటమి నేతలు గుర్రం కొండ, పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# దేశంలో తొలిగా వైద్య విద్యకు నాంది ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ

- 39 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి







**విజయవాడ /జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** అందుబాటులోకి వచ్చిన కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు మూరుమూల పల్లెలకు కూడా వైద్యం అందు బాటులోకి రావడం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి పేర్కొన్నారు.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలోని ఆలోచనా హాలులో శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి హాజరై మాట్లాడుతూ ఆరోగ్య విద్యకు ప్రత్యేకం గా ఏర్పాటు చేయబడిన భారతదేశంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం వల్ల వైద్య సేవలు సామాన్యుడి కి కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు.వైద్య రంగంలో నూతన సాంకేతి విజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందు కు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన నవంబర్ 1 న ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు అందరికీ అందుబాటులో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని యూనివర్సిటీ ఏర్పాటు చేయటం జరిగిందని వెల్లడించారు.దేశంలో మొదటి సారి మెడికల్ ఎడ్యుకేషన్ లో యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ అభివృద్ధి చెంది హెల్త్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు. కోవిడ్ టైమ్ లో మెడికల్ కేర్ ప్రొఫెషనల్స్ అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ ను యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు.

### రాష్ట్రంలో వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగటం సంతోషదాయకం:జి.రఘునందన్

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జి.రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగటం సంతోష దాయకమన్నారు.అలాగే ఎన్జీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

### యూనివర్శిటీ పరిధిలో 554 కాలేజీలు పనిచేస్తున్నాయన్నాయి: డా.పి.చంద్రశేఖర్

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబర్ 1 న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించారన్నారు. యూనివర్శిటీని స్థాపించి 39 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. వచ్చే ఏడాదికి 40 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఆ ఏడాదిని ఘనంగా సెలబ్రేషన్స్ చేస్తామన్నారు. యూనివర్శిటీ పరిధిలో 554 కాలేజీలు పనిచేస్తు న్నాయన్నారు.యూనివర్శిటీలో రీసెర్చ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకోసం కొంత బడ్జెట్ ను కూడా అందిస్తున్నామ తెలియజేశారు. సైకాలజీలో ఎం.ఫిల్ కోర్సును ప్రారంభిస్తున్నామన్నారు. యూనివర్శిటీకి అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయిస్తుందని, అందుకు రాష్ట్ర గవర్నర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర గవర్నర్ ను ఇటీవల కలిసినప్పుడు యూనివర్శిటీ పాలనపై ఆయన చాలా సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని మెడికల్ కాలేజీల్లో ఎమర్జెన్సీ మెడిసిన్స్ ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి, సైకియాట్రిస్ ఎండ్ల రామసుబ్బారెడ్డి, చక్రరావు, యూనివర్శిటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పులివెందెల పులకేశి నోరు విప్పితే అబద్దాలే

● చిత్తుగా ఓడిపోయిన బుద్ధిరాని జగన్ రెడ్డి.... ● తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్....

**అమరావతి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మంథా తుఫాన ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి మాత్రం బెంగుళూరు ప్యాలెస్ లో సేద తీరి, ఇప్పుడు తీరిగ్గా మీడియా ముందుకు వచ్చి అబద్ధాలు చెబుతూ తమ కూటమి ప్రభుత్వంపై చంద్రబాబుపై విషం కక్కుతున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. అమరావతి లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తుగా ఓడిపోయిన బుద్ధికాని జగన్ రెడ్డి. తన విషప్రతికను మీడియాను అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుపై అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విపత్తుల సమయంలో, మానవత్వం ఉన్న ఎవరైనా ప్రజలకు చేతనైన సాయం చేస్తారు. కాని జగన్ రెడ్డి మాత్రం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విష ప్రచారం చేస్తూ, రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నాడని ఆయన విమర్శించారు వైఎస్సార్సీపీ ప్రభుత్వం కాలంలో (2019-2024) వైఎస్ జగన్ రెడ్డి రైతులకు ఉచిత పంట బీమా ఇస్తామని హామీ ఇచ్చి, మాట తప్పి మడమ తిప్పాడని. ఐదేళ్లలో 10 వరుస ప్రకృతి విపత్తులతో 60 లక్షల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయని రైతులు సుమారు రూ.30 వేల కోట్ల విలువైన వంట ఉత్పత్తులను కోల్పోయారని ఇంత పెద్ద నష్టానికి ప్రభుత్వం ఇచ్చింది మాత్రం రూ. 2 వేల కోట్లు మాత్రమే ఇనపుట్ సబ్సిడీగా రైతులు నెలల తరబడి తిరిగినా వంట బీమా పరిహారం ఒక్క రూపాయి కూడా అందలేదని ఆయన విమర్శించారు. ఇ-క్రాప్, ఆర్బీకేలు, సచివాలయ వ్యవస్థలన్నీ కేవలం ప్రచారం కోసమే, నేలమీద ఫలితం లేదని మిర్చి మామిడి, పొగాకు కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చి, రైతులకు ఒక్క రూపాయి చెల్లించలేదని. మార్కెట్ జోక్యం లేక రైతులు తక్కువ ధరలకు పంటలు అమ్ముకునే పరిస్థితి ఎదుర్కొన్నారని. జగన్ రెడ్డి పాలనలో టమాటా సేకరణ కేవలం 3,780 మెట్రిక్ టన్నులకే పరిమితమైంది రైతుల వంట నష్టానికి సరైన అంచనాలు, తక్షణ



సాయం, బీమా పరిహారం- ఏదీ జరగలేదని. రైతు సంక్షేమం పేరుతో కోట్ల రూపాయల మోపం చేశాడని ఆయన విమర్శించారు. ఉచిత పంట బీమా అని హామీ ఇచ్చి జగన్ రెడ్డి రైతులను మోసం చేశారని. మాట ఇచ్చి మడమ తిప్పారు. రైతులకు బీమా రాకుండా గాలికి వదిలేసాడని కేంద్ర ప్రభుత్వం ఫసిల్ బీమా యోజన పోర్టల్ లో ఖరీఫ్ పంటల బీమాకు సంబంధించి ఏపీ తరపున నమోదైన వివరాలు చూస్తే రైతులకు జగన్ రెడ్డి చేసిన ద్రోహం తెలుస్తుందని ఆయన తెలిపారు. పోర్టల్ రాష్ట్రంలో 2023- 24 ఖరీఫ్ సీజన్ మెత్తం సాగిన పంటల విస్తారం 0.04 హెక్టార్లే పంటలు పండిస్తున్న రైతులు 16 మందే. ఇది నిజం కాదా జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. వేలాది కోట్లు సాయం చేశానంటూ వందలాది కోట్ల ప్రకటనలు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించారని వెయ్యి మంది రైతులలో ఒకరిద్దరికి ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. జగన్ రెడ్డి 2019 ఖరీఫ్లో పంటల బీమా కింద రైతులతో ఒక్క రూపాయి ప్రీమియం కట్టించింది అయితే ఈ ఏడాది రబ్బీ సీజన్లో ఈ పథకాన్ని జగన్ సర్కార్ గాలి వదిలేసిందని ఆయన విమర్శించారు. అలాగే 20 20 21 లో రెండు సీజన్లో అసలు బీమా యోజన పథకాన్ని పూర్తిగా వదిలేశాడని మళ్లీ 20 22 20 23 రబ్బీ 20 23 ఖరీఫ్ 20 23 24 రబ్బిలో ఉచిత పంట భీమా ఊసే ఎత్త లేదని ఆయన విమర్శించారు. దీంతో మూడు పంటల బీమా సొమ్ము రైతులకు ఇవ్వకుండా రైతుల జీవితాలతో జగన్ చెలగాటమాడని ఆయన విమర్శించారు. గతంలో ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టకుండానే కట్టినట్టుగా జగన్ రెడ్డి అసెంబ్లీలో అబద్ధాలు చెప్పాడని ఆయన విమర్శించారు. అప్పుడు నారా చంద్రబాబు నాయుడు పోడియం వద్ద నేలపై కూర్చుని నిరసన తెలపడంతో అదే రోజు రాత్రి 590 కోట్లు ప్రీమియం కోసం మంత్రంగా జీవో విడుదల చేశారని ఆయన గుర్తు చేశారు ఏపీలో ప్రధానమంత్రి ఫసిల్ బీమా యోజన ఆర్ డబ్ల్యు బీసీఐఎస్ క్రింద 20 20 21 నుంచి 20 24 25 మధ్యకాలంలో 3.138.80 కోట్లు క్లెయిమ్ లు రాగా అందులో చెల్లించలేదని ఆయన విమర్శించారు. ఇక 2.592.07 కోట్లు విలువైన క్లెయిమ్ లు పెండింగ్ లో ఉన్నాయని సబ్సిడీ రైతుల ప్రీమియంలో జగన్ రెడ్డి ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో ఇందుకు కారణమని గత ఐదేళ్లు పంట బీమా పూర్తిగా వదిలేసి ఇప్పుడు మీడియా ముందు ని సిగ్గుగా పచ్చి అబద్ధాలు జగన్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఆయన విమర్శించారు. పంటలపై కనీసం అవగాహన లేని జగన్ రెడ్డి మళ్ళీ ప్రజలను మభ్య పెట్టేందుకే కుయుక్తుల పన్నుతున్నాడని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రైతుల కష్టానికి అండగా నిలిచిందని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అంచనావే పనులు జరిపి ఇన్ పుట్ సబ్సిడీలు బీమా పరిహారాలు అందిస్తుందని ఆయన తెలిపారు.

# మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వెంకటరమణను కలిసిన బీబీఏ నేతలు..

● జస్టిస్ రమణకు బి.బి.ఏ. అభివృద్ధి కార్యక్రమాలు వివరించిన నాయకులు

● రాష్ట్రంలో ఏ బార్ అసోసియేషన్ చేయని విధంగా చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న "బీబీఏ"ను అభినందించిన జస్టిస్ రమణ





**విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విట్ ఏపీ యూనివర్సిటీ యొక్క ఐదవ వార్షికోత్సవానికి శని వారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతదేశపు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ని ది బెజవాడ బార్ అసోసియే షన్ ప్రెసిడెంట్ ఎ కె బాష, ఉపాధ్యక్షులు పిల్ల శ్రీనివాసరావు కలసి బెజవాడ బార్ యొక్క అభివృద్ధి పనులు, నూతన భవనం చుట్టూ ప్రణాళిక పరంగా పార్కింగ్ ప్లాన్ గురించి తెలియపరిచినారు. ఈ సందర్భంగా బెజవాడ వారి అభివృద్ధి పనుల కోసం విజయవాడ పార్లమెంట్ మెంబర్ కేశినేని శివనాద్ (చిన్ని) ఎంపీ నిధుల నుంచి 30 లక్షల రూపాయల నిధులు గ్రాండ్ చేశారని మరియు రెండవ విడతగా ఇంకొక 30 లక్షల నిధులు ఇస్తామని హామీ ఇచ్చారని తెలియపరచగా, అందుకుగాను ఎన్వి రమణ ఈ విధంగా బెజవాడ బార్ అభివృద్ధికి తోడ్పడుతున్న ఎంపీ కి తమ వంతు గా ధన్యవాదాలు తెలియజేయమని అధ్యక్షుల వారికి చెప్పారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ మాజీ అధ్యక్షులు అయిన సిహెచ్ జగదీష్, జాన్ విక్టరీ మరియు బి.బి.ఏ. కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ మరియు ఈసీ మెంబర్ రాజ్యలక్ష్మి ఎన్వి రమణ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ మరియు ఇతర సభ్యులు హాజరయ్యారు.

# ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం చంద్రబాబు

●ఎన్టీఆర్ భరోసాతో పేదల బతుకులకు ఆసరా ●పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**కాజులూరు, కె. గంగవరం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రతి కుటుంబానికి పెద్ద కుమారునిలా సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నారని, నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు భరోసాగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గంలోని కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు గ్రామాల్లో, అలాగే కె. గంగవరం మండలంలోని బాలాంత్రం, పేకేరులో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు,కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం



పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చా మన్నారు. అలాగే ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూడా అమలు చేసాం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు సత్యం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏ ఎమ్ సి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణ మూర్తి, కె గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, డీసీ లు,కాజులూరు ఎంపీడీఓ జె రాంబాబు, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్ లు సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చిరుప్రాయంలో సమాజంపై అవగాహన, క్రమశిక్షణ పెంపొందాలి

● కమ్యూనిటీ హెల్పర్స్ పై అవగాహన ● అగ్ని ప్రమాదాలు, నివారణ్న నేరాలు, శిక్షలు ● చేతుల పరిశుభ్రత, ఆరోగ్యం్న ఆహ్లాదం, ఆనందం ● బిఐఎస్ సీబీఎస్ఈ విద్యా సంస్థ వ్యవస్థాపకులు శ్యాం బండి, మెలోడీ బండి ప్రోత్సాహం ● ఉపాధ్యాయురాలు లాము షాలిన





**నూజివీడు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విద్యార్థులకు చిరుప్రాయంలోనే సమాజం కమ్యూనిటీ హెల్పర్స్, క్రమశిక్షణ పట్ల అవగాహన పెంపొందించటమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు బేతేస్తా ఇంటిగ్రేటెడ్ స్కూల్ (బిఐఎస్) సిబిఎస్ఈ పాఠశాల ఉపాధ్యాయురాలు లాము షాలిన అన్నారు. నూజివీడులో ఉపాధ్యాయురాలు లాము షాలిన శనివారం మాట్లాడుతూ బిఐఎస్ సీబీఎస్ఈ విద్యా సంస్థ వ్యవస్థాపకులు శ్యాం బండి, మెలోడీ బండి ప్రోత్సాహంతో చిరు ప్రయోగం లోని ఎల్కేజ్ విద్యార్థులకు సమాజంలోని అన్ని శాఖల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి... ప్రమాదాలు సంభవిం చినప్పుడు భయపడకుం డా ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంతంపై అగ్నిమాపక కేంద్రం వద్ద సిబ్బంది వివరించినట్లు తెలిపారు. అగ్నిమాపక వాహనం, ప్రమాదాలు సంభవించి నప్పుడు వినియోగించే పరికరాలను తిలకింపచేసి చిన్నారులకు అర్థమయ్యే రీతిలో ఎంతో చక్కగా వివరించారని అన్నారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించటం జరిగిందన్నారు. పట్టణ సిఐ సత్య శ్రీనివాస్ చిన్నారులను ముద్దు చేస్తూ, చిరుప్రాయంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని, ఈ వయస్సులో తప్పులు చేస్తే నేర ప్రవృత్తి వైపు జీవితం పయనిస్తుందని అది ఎంతో ప్రమాదకరమని హెచ్చరించినట్లు తెలిపారు. ఎలాంటి తప్పులకు ఏ విధమైన శిక్షలు ఉంటాయో వివరించినట్లు చెప్పారు. నూజివీడు ఏరియా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్ళగా చిన్నారి విద్యార్థులకు చేతులను పరిశుభ్రం చేసుకునే విధానాన్ని డాక్టర్ గోపీనాథ్ సూపర్డెంట్ పద్మజారాణి RMO శ్రీనివాస్ చూపించినట్లు తెలిపారు. చేతులు పరిశుభ్రంగా లేకుంటే తీసుకునే ఆహార పానీయాల ద్వారా బ్యాక్టీరియా గొంతులోకి వెళ్లి అనేక రకాలైన రుగ్మతలు, అనారోగ్యాలు ఏర్పడతాయని చిన్నారులకు చిత్రాలను చూపుతూ సోదాహరణంగా వివరించినట్లు చెప్పారు. పాటలు పాటించ డంతో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందించినట్లు తెలిపారు. అన్ని రకాలైన శాఖలలో పరిశీలించిన అంశాలను, తెలుసుకున్న విషయాలను తమ పాఠశాల చిన్నారి విద్యార్థులు వల్లె వేయడం చూస్తుంటే ఎంతో ఆనందం కలిగిందన్నారు. రానున్న కాలంలో బిఐఎస్ సీబీఎస్ఈ విద్యా సంస్థ వ్యవస్థాపకులు శ్యాం బండి, మెలోడీ బండి ల ప్రోత్సాహం తో మరిన్ని శాఖల పరిశీలన, ఆయా శాఖల పనితీరు పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించేందుకు ప్రయత్నం చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాపర్తి లావణ్య, పిలాచు, ముల్లంగి బాబు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు పెన్షన్ అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం పటమట, వివేకానంద కాలనీ, విధి పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వ్యాసం రాజ్యలక్ష్మి, అచ్చాలు, గౌరీ లకి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,376 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 25,793, సర్కిల్ 3 పరిధిలో 20,381 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆ ప్రాంతాల్లో గల పార్క్ వద్దకు వెళ్లి 7 గంటలైనా పార్క్ ఎందుకు తెరవలేదని ఆగ్రహించారు. సకాలంలో పార్కు తెరిచేలా అధికారులు పర్యవేక్షిస్తుండాలని నగరంలో పార్కులను సకాలంలో తెరవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి పటమట వద్ద గల అన్న కాంటీన్ పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, త్రాగునీరు, వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లోని ప్రతిరోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారాలను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు జోనల్ కమిషనర్ 3 కె. షమ్మీ, సి. డి.ఓ 3 ఉమామహేశ్వరి, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మార్కాపురం జడ్పీ హైస్కూల్ బాలికలు.

**మార్కాపురం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** 69వ స్కూల్ గేమ్స్ డివిజన్ స్థాయి పోటీలలో జిల్లా స్థాయికి మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు చెస్ అండ్ 17 అండర్ 14 బ్యాట్మెంటన్ అండర్ 17 యోగాసనాలు అండర్ 17 అండర్ 14 విభాగాల్లో తమ ప్రతిభను కనపరచి జిల్లా స్థాయికి సెలెక్ట్ అయిన వారిని ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీదేవి పిడిఎం జాహ్నవి ప్రియ పిఈటికే రోహిణి, ఇతర ఉపాధ్యాయులు పిల్లల్ని అభినందించారు.



# విఎంసి చీఫ్ ఇంజనీర్ గా నగరాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు

-చీఫ్ ఇంజనీర్ గా రిటైరైన ఆర్. శ్రీనాథ్ రెడ్డి ని ప్రశంసించిన విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్ లో శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థలు విశేష సేవలు అందించి, చీఫ్ ఇంజనీర్ గా అక్టోబర్ 31, 2025న రిటైరైన ఆర్. శ్రీనాథ్ రెడ్డిని కమిషనర్ ధ్యానచంద్ర సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థలో చీఫ్ ఇంజనీర్ గా నగరాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, దసరా, భవానీ దీక్ష విరమణ, వరదలు, తుఫాను సమయంలో తను చేసిన పని ప్రశంసనీయమని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (జనరల్) ఏ. రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జీ సృజన, ఇన్చార్జ్ చీఫ్ ఇంజనీర్ పి సత్యకు మారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ లత, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, డి ఎఫ్ ఓ మల్యాద్రి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) పి వెంకటనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, సురేఖ, ప్రభాకర్ పాల్గొన్నారు.





గ్రేటర్ హైదరాబాద్ గ్రేట్ యాదవ్ లీడర్ వల్లాల చిన్న శ్రీశైలం యాదవ్ తో హైద్రాబాద్ యాదవ ప్రముఖులు గొంటి శ్రీనివాస్ యాదవ్, అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ నేత పి. ఎల్. పి.యాదవ్, వైసిపి నాయకులు, మచిలీపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్ యాదవ్ తదితర ప్రముఖులు

-హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :

# ప్రారంభమైన పాండురంగడి ఉత్సవాలు..

## భక్తుని కోసం సాక్షాత్కరించిన భగవంతుడు..









**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** భక్తులను అనుగ్రహించి వారికోసం ప్రత్యక్షమైన దేవుళ్ళ గురించి చదివాం కలియుగంలో భక్తుని కోసం భగవంతుడు సాక్షాత్కరించిన ఉదాంతం ఇది. చిలకలపూడి అనగానే రోల్డ్ గోల్డ్ బంగారపు నగలు అని గుర్తుకొస్తోంది. అంతకంటే మహిమ నిత్యతమైన దేవుడే ప్రత్యక్షమైన సంఘటన చిలకలపూడి లో జరిగింది. పాండురంగడు స్వయంగా సాక్షాత్కరించిన కీర పండరీపురం జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలోని చిలకలపూడి లో ఈ క్షేత్రానికి కీర పండరీపురం అని పేరు ఉంది. పూర్వం చిలకలపూడిలో దోస వ్రతం చేసేవారట అంటే దోస విత్తనాలు నాటి ఆ విత్తనాలు పెరిగి కాయలు కాసిన తర్వాత భగవంతునికి సమర్పించే వారట. అందుకే చిలకలపూడి కీర పండరిపురం అని పేరు వచ్చి ఉండవచ్చని అభిప్రాయం ఉంది. ఈ క్షేత్రా నిర్మాణానికి కారకులైన భక్త నరసింహమే కాకి బంగారంతో నగలు చేయడం జరిగిందని అందుకని చిలకలపూడి నగలు అని పేరు కూడా వచ్చి ఉంటుంది. 1889 ఏప్రిల్ 4 తేదీ విశాఖపట్నం జిల్లా బొబ్బిలి తాలూకాలోని ఉత్తర వెల్లి గ్రామంలో విశ్వ కర్మ కులస్తులైన గంగాధరం, రామన్న దంపతులకు జన్మించారు. నరసింహం, ఆయన చిన్నతనం నుండే దైవచింతలలో ఉండేవాడని తన 18వ సంవత్సరంలో చిలకలపూడి బంగారం పేరుతో వ్యాపారం చేసేవారు. నరసింహం ఒకసారి పండరీపురం వెళ్ళినప్పుడు అక్కడ శ్రీ మహీపతి గుండా మహారాజు అనే గురువు దర్శనం అయ్యింది. నరసింహం కి పాండురంగోపాసన విధానం తెలిపి శ్రీ విఠల మంత్రంతో తులసిమాల ప్రసాదించారు. కొంత కుంతర్వాత గురువుగారే మహామంత్ర రాజమును మంత్రమును కూడా ఉపదేశించి భక్త నరసింహం అని పేరు పెట్టారు. గురువు ఆశీర్వాదబలంతో భక్త నరసింహం ఆలయ నిర్మాణం తలపెట్టారు. శంకుస్థాపన కోసం పండరీపురంలోని చంద్రబాగానదిలోని కొన్ని గులకరాళ్ళను ఉపయోగించ సంకల్పించారు. నది మహా ఉద్రుక్తంగా ఉన్నందున గులకరాళ్ళను సేకరించడం సాధ్యపడలేదు. అప్పుడు నరసింహం బాగానదిని ప్రార్ధించగా పండరికా దేవాలయం పక్కన ఒక ఇసుక దిబ్బ ఏర్పడింది. నరసింహం పడవలో నదిలోని ఇసుక, రాళ్ళ ,నీరు, దిబ్బల ఇసుకను సేకరించారు. ఆ ఇసుకలో ఒక చిన్న గుండ్రటి రాయి దొరికింది. వాటిని అన్నింటిని పాండురంగడి ముందు ఉంచి నరసింహం గుండా మహారాజులు తన్మయత్వంలో ప్రార్ధనలో ఉండగా పాండురంగడి నుంచి ఒక దివ్యమైన జ్యోతి అక్కడున్న గుండ్రటి రాయిలో ప్రవేశించింది. ఆరోజు రాత్రి పాండురంగడు నరసింహం కలలో సాక్షాత్కరించి కీర పండరీపురం క్షేత్రంలో శ్రీ శుక్లా నామ సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశి బుధవారం13- 11- 1929 పగలు తన మూర్తి సాక్షాత్కరించగలదని చెప్పారు. నరసింహం పండరిపురం నుండి చిలకలపూడి కి వచ్చి ఆలయ నిర్మాణం ప్రారంభించారు. రోజులు గడుస్తుండగా నరసింహం గురువుగారైనమహీపతి మహారాజ్ పాండురంగడు స్వప్నంలో దర్శనమిచ్చి నీ శిష్యుని కోసం తాను తెలిపిన 13-11-1929 కీర పండరిపురంలో సాక్షాత్కరిస్తానని చెప్పారు. ఈ విషయం మహారాజ్ ఒక లేఖ ద్వారా నరసింహం కు తెలియజేశారు. అప్పటికే పాండురంగని విగ్రహం తప్ప ఆలయం నిర్మాణం పూర్తయింది. పాండురంగడు సాక్షాత్కరిస్తానన్న రోజు రానే వచ్చింది. వేలాదిమంది భక్తులు, పెద్దలు, అధికారులు పాండురంగని గుడికి చేరుకున్నారు. మహా అద్భుతమైన పాండురంగడిని దర్శించుకోవాలంటే గుడిలో విగ్రహం లేదు. ఎలా సాక్షాత్కారం జరుగుతోంది. గర్భగుడి కి తాళం వేసి సీలు వేశారు. క్షణాలు గడుస్తున్నాయి. అందరిలో ఆందోళన నరసింహం పాండురంగని ప్రార్ధనలో ఉన్నారు. పగలు 10:30 అయ్యింది. గర్భగుడికి వేసిన తాళం తీసి తలుపులు తీయడానికి ఎంత ప్రయత్నించినా ఆ తలుపులు తెరుచుకోలేదు. భక్త నరసింహంతో అక్కడికి వచ్చిన భక్తులంతా తన్మయత్వంలో ప్రార్థనలు చేస్తూ ఉండగా అకస్మాత్తుగా తలుపులు తెరుచుకున్నాయి. దివ్య తేజస్సు మధ్య పాండురంగని విగ్రహం సాక్షాత్కరించింది మూడు అడుగుల ఎత్తున పండరీపురంలోని పాండురంగని విగ్రహం లాగానే ఉంది భక్తులకు దర్శనమిచ్చిన విగ్రహం. పండరీపురం లోని పాండురంగని పాదాలు ఎలా తాకుతారో అలానే ఇక్కడ కూడా పాదాలను భక్తి భావంతో తాకి చరిత్రద్రులు కావచ్చు. అప్పటి నుంచే పాండురంగని ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్త నరసింహం సహస్ర కోటి విఠల నామ యజ్ఞం తలపెట్టగా దేశంలోని అనేక మంది యజ్ఞంలో పాల్గొని శ్రీ విఠల నామం రాశారు అలా రాసిన పుస్తకం అన్నింటిని పూజా విధానంతో ఆలయ ప్రాంగణంలో విఠల కోటి స్థూపం లో నిక్షింపబడ్డాయి. ప్రతి ఏట పాండురంగని ఉత్సవాలు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. భగవంతుడు భక్త దాసుడు అని నరసింహం ద్వారా నిరూపింపబడింది నరసింహం 16-1-1974 లో పరమపదించారు. ఆ సమయంలో నరసింహం శరీరం నుంచి విద్యుత్ కాంతి లాంటి వెలుగు వెలువడి పాండురంగనిలో ఐక్యమయ్యింది సహస్ర లింగ మండపం వద్ద గంటలు ఓంకార నాదాలతో మోగటం అద్భుతం... మహా అద్భుతం. దేవాలయ నిర్మాణ సమయంలోనే పాండురంగని ఆజ్ఞ ప్రకారం మహా మండపం నందు సమాధి నిర్మించి దానిమీద ఒక రాయి పరిచి తన శరీరాన్ని అక్కడే ఉంచమన్నారు ఆ విధంగానే నరసింహం నిలువెత్తు విగ్రహాన్ని స్థాపించారు. సముద్రతీర ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఈ పాండురంగని ఆలయానికి ఆషాడ కార్తీక మాసంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అన్ని ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పూజారికాలు నిర్వహిస్తారు ఈ కార్తీకమాసంలో భక్తులు సముద్ర స్నానం ఆచరించి పాండురంగని ఉత్సవాల్లో పాల్గొని పాండురంగడిని దర్శించి పునీతులు అవుతారు. భక్తులు మచిలీపట్నంలోని చిలకలపూడి చేరుకోవడానికి రైలు బస్సు మార్గాలు ఉన్నాయి విజయవాడ నుంచి సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. ఈ ఉత్సవాలు ఈనెల 31 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు జరుగుతాయి మామూలు రోజుల్లో కూడా ప్రతిరోజు రెండు పూటలా పాండురంగని దర్శించుకోవచ్చు.



# యానాది కుటుంబాలను దత్తత తీసుకున్న మంత్రి కొల్లు రవీంద్ర

- పి-4 కార్యక్రమంతో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుదాం
- నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను
- కొల్లు ఫౌండేషన్ ద్వారా విద్య, ఉపాధికి తోడ్పాటు అందిస్తా
- పెద్దపట్నంలో యానాది కుటుంబాలతో మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వం ప్రకటించిన పి4 కార్యక్రమ లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు పెన్షన్ పంపిణీ కోసం రూరల్ మండలం పెద్దపట్నంలో పర్యటించిన మంత్రి అక్కడ నివాసం ఉంటున్న యానాది కుటుంబాలను ప్రభుత్వం ప్రకటించిన పి-4 కార్యక్రమం కింద దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. యానాది కుటుంబాల స్థితిగతుల్ని చూసి చలించిపోయారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తైనా ఇంకా తిండికి, బట్టకు, నిలువ నీడ కోసం ప్రజలు కష్టాలు పడడం బాధాకరం అన్నారు. ఆ కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సరైన గుర్తింపు కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని చెప్పడంతో.. తక్షణమే ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. చిన్న చిన్న గుడిసెల్లో నివాసం ఉండడం, ఉపాధి లేక తిండికీ సతమతమవుతున్నామని తెలియజేయడంతో మంత్రి చలించిపోయారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షల చొప్పున నిధులు అందిస్తుండగా, అవసరం మేరకు ఎస్టీ కార్పొరేషన్ నుండి కూడా నిధులు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. కొల్లు ఫౌండేషన్ ద్వారా పిల్లల చదువులకు, కుటుంబంలోని వారికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు లంకె నారాయణ ప్రసాద్ మీనవల్లి నాగేశ్వరరావు గడిదేశి రవి అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య భద్రతకు ఎమ్మెల్యే రాము కృషి : కూటమి నేతలు

### -15మంది బాధితులకు రూ.8 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..



**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 15 మంది బాధితులకు మంజూరైన రూ. 8లక్షల 11వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ.. నందివాడ, గుడివాడ రూరల్, గుడ్లవల్లేరు మండలాల నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధిత కుటుంబానికి చెందినవారు కూటమి ప్రభుత్వం, మరియు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కూటమి నాయకులు జనసేన ఇన్చార్జ్ శ్రీకాంత్, పంద్రాజు సాంబయ్య తదితర నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. గుడివాడ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య భద్రతకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అనేక విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. 16 నెలల కూటమి పాలనలో రికార్డు స్థాయిలో 3కోట్ల 13లక్షల, 75 నగదు నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలు అందుకున్నాయంటే ఎమ్మెల్యే రాము కృషి ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆరేకపూడి రామశాస్త్రిలు, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, సీనియర్ టిడిపి నాయకులు అందుగుల ఏసు పాదం, అంజిరెడ్డి, రబ్బాని, కుర్మా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల విద్యార్థులకు "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్"



**గుడివాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక నారాయణ పాఠశాలలో ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని పాఠశాలలో ఇప్పటివరకు నేర్చుకున్న పలు అంశాలను పేరెంట్స్ కు ప్రాక్టికల్ రూపంలో తెలియజేశారు. విద్యార్థులు జూన్ నెల నుండి ఇప్పటివరకు పాఠశాలలో నేర్చుకున్న పార్టీ అంశాలు ఉపాధ్యాయుల సహాయం లేకుండా ప్రాక్టికల్ రూపంలో తల్లిదండ్రులకు తెలియజేయడం ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్ పెరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ సుమంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ లియోని, వైస్ ప్రిన్సిపల్ సుజాత, ఉపాధ్యాయులు వహీదా, మనీషా తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతారాహిత్యం అంటే ఇదే కదా....!





**జి.కొండూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో కొంతమంది ట్రాక్టర్ డ్రైవర్లు పాత భవనాలు పడవేయగా వచ్చిన వ్యర్థ శిధిలాలు, మట్టి, పెద్ద పెద్ద రాళ్ల ను లోడు చేసుకొని వచ్చి గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పడబోస్తున్నా రు.పులి వాగు వంతెన పక్కన ఆర్ అండ్ బి రహదారికి అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లు ను అన్ లోడ్ చేశారు.ఈ రాళ్లు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి.అయినా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదనీ, ఇది బాధ్యత రాహిత్యం కాదా? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు



**కూకట్ పల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపే లక్ష్యంగా ఎర్రగడ్డ డివిజన్ ఇన్చార్జ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ఆదేశాల మేరకు శనివారం ఎర్రగడ్డ డివిజన్ లోని పలు కాలనీల్లో కారు గుర్తుకు ఓటు వేయలంటూ డోర్ టు డోర్ ప్రచారంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద భాస్కర్ రావు మాట్లాడుతూ ఎవరు ఎన్ని మాట్లాడిన జూబ్లీహిల్స్ లో గెలిచేది బిఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ లో భాగంగా ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు హనుమాన్ జంక్షన్ లో పేదల సేవలో పేరుతో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను హనుమాన్ జంక్షన్ టౌన్ పార్టీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు లబ్ధిదారులకు అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, పొట్లూరి ఫణి, తాడిశెట్టి శ్రీను, చీలి ఆనంద్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇవి ఫోర్ లైన్స్ సింబల్స్ కాదు!



**విస్సన్నపేట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఏ కొండూరు రోడ్డులో గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ రహదారులు అస్తవ్యస్తంగా తయారు కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో ఒక రాజకీయ పార్టీ వర్షపు నీరు నిలిచి ప్రమాదాలు జరుగుతున్నాయని పత్రికలకు ఎక్కటంతో కోటి రూపాయలు టెండర్లు వైసీపీ ప్రభుత్వ రథసారథి వైయస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలతో పిలవడం జరిగింది. టెండర్లు పిలిచిన ఆనాడు కాంట్రాక్టర్ అలసత్వం వలన పనులు జరగకపోవడంతో తర్వాత అవి రద్దయినట్టుగా తెలుస్తోంది. ఆనాటి నుండి ఈనాటి వం-కు ప్రభుత్వాలు మారిన ప్రజా ప్రతినిధులు మారిన రహదారుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండటంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గోతులకు గోతులకు పుల్లలు పెట్టడంతో పుల్లలు గుచ్చటంతో చూసేవారికి ఫోర్ లైన్లవలె కనబడుతున్నాయని పలువురు చలోక్తులు విసురుతున్నారు.

# తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**తోట్లవల్లూరు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మొంథ తుఫాను బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి, బొడ్డపాడు సర్పంచ్ మూడే శివ శంకరరావు తెలియజేశారు. మండలంలోని బొడ్డపాడు గ్రామ సచివాలయం వద్ద తుఫాను బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. బొడ్డపాడు, చిన పులిపాక గ్రామాలకు చెందిన తుఫాను బాధితులకు సర్పంచ్ శివ శంకర్ రావు నిత్యవసర సరుకులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ %న%.శివశంకర్, శ్రీనివాసరావు, వసంత కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి రమాదేవి, తిరుపతయ్య, నాగభూషణం, ప్రసాద్ , రేషన్ డీలర్ శేషుబాబు,సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షను స్వీకరించిన బిజెపి రాష్ట్ర నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**కూకట్ పల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి మాల ధరించి నియమాలతో కూడిన దీక్షను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శనివారం ఉదయం చేపట్టారు. కూకట్ పల్లీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి దివ్యదర్శనము చేసుకొని అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు యోగి గురుస్వామి కైంకర్యములచే మాలను ధరించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధారణ భక్తితో పాటుగా మనసుకు పవిత్రతను, ఆత్మశాంతిని ప్రసాదిస్తుందనీ చెప్పారు. ప్రతి సంవత్సరం స్వామి వారి మాలధారణ ద్వారా శరీరం, మనసు, ఆత్మ శుద్ధి సాధించడానికి ఇది ఒక ఆధ్యాత్మిక సాధనగా పేర్కొన్నారు. నియమ నిష్ఠలతో దీక్షను ఆచరించడం ద్వారా జీవితంలో నియంత్రణ, క్రమశిక్షణ భక్తి పెంపొందుతాయని వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి అన్నారు.



# విజయవంతంగా అన్నకూట్ ప్రసాద కార్యక్రమం






**హైదరాబాద్,నవంబర్ 1 (వార్తాప్రభ) :** అన్నకూట్ ప్రసాద మహోత్సవం అగర్వాల్ సమాజ్ హాల్‌లో ఘనంగా జరిగింది. శాఖ సభ్యులందరూ పూర్తి ఉత్సాహంతో, భక్తి శ్రద్ధలతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్యపాత్ర పోషించారు. శ్యామ్ బాబా, మహారాజా అగ్రసేన్ జీకి భోగ్ సమర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. అగ్రవంశీ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో విజయవంతమైన కార్యక్రమం ఇది. ఇంతకుముందు ఇదే నెల 5వ తేదీన సుందరకాండ పారాయణం నిర్వహించారు. కొత్త శాఖ అయినప్పటికీ, ఒకే నెలలో రెండు విజయ వంతమైన కార్యక్రమాలను నిర్వహించడం శాఖకు గర్వకారణం. శాఖాధికారుల అంకితభావానికి, అద్భుతమైన ఏర్పాట్లకు సభ్యులందరూ అభినందనలు తెలిపారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణకు చెందిన పలువురు ముఖ్య పదాధికారులు హాజరయ్యారు, వారిలో ముఖ్యులు అనిరుధ్‌జీ గుప్తా, అధ్యక్షులు వికాస్‌జీ కేషన్, కార్యదర్శి సీమా జైన్, సంయుక్త కార్యదర్శి ఆచల్‌జీ గుప్తా, కోశాధికారి మనీష్‌జీ అగర్వాల్, మాజీ అధ్యక్షులు రాజేష్ కుమార్ అగర్వాల్, అధ్యక్షులు – ఆత్మ గౌరవ్ భవన్ అతిథులందరూ కార్యక్రమంలో పాల్గొని అన్నకూట్ ప్రసాదాన్ని స్వీకరించి, ఆశీస్సులు పొందారు. అగర్వాల్ సమాజ్ యొక్క వివిధ శాఖలైన ం అల్వాల్–లాల్‌బజార్, అత్తాపూర్, దోమల్‌గూడ, కొత్తపేట, మలక్‌పేట, మానసరోవర్, ప్యారడైజ్ మరియు రామ్‌నగర్ ం నుండి కూడా పలువురు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. అగ్రవంశీ సికింద్రాబాద్ శాఖ వ్యవస్థాపక సభ్యులు అశోక్ చోకాణీ, దీపక్ అగర్వాల్, అభిషేక్ అగర్వాల్, అరుణ్ అగర్వాల్, సందీప్ ధేడియా, సునీల్ కుమార్ చోకాణీ, అరుణ్ అగర్వాల్ (తిరుమలగిరి), దినేష్ సబల్కా, కపిల్ గర్గ్, రాజేంద్ర అగర్వాల్, రవి గోయెంకా కిషన్ చోకాణీ సభ్యులందరితో కలిసి పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం కార్యాలయంలో ఉచిత మెగా కంటి పరీక్షల శిబిరం



**మల్కాజిగిరి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరూ కళ్ళను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మల్కాజ్ గిరి ముదిరాజ్ సంఘం సీనియర్ అడ్వైజర్ పిట్ల మోహన్ రాజ్ అన్నారు. శనివారం మల్కాజ్ గిరి ముదిరాజ్ సంఘం భవనంలో మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి పరీక్షల శిబిరం లయన్ ఎమ్మెస్ రెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలో ఉన్న సుమారు 200 మందికి పైన హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆపరేషన్లు ఉన్నవారికి ఆపరేషన్ ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సలహాదారులు పిట్ల మోహన్ రాజ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎస్ రాంచందర్, ప్రధాన కార్యదర్శి పి లక్ష్మీనారాయణ, ఉప కార్యదర్శి రాందాస్ ధనరాజ్, వారితోపాటు ముదిరాజ్ సంఘం సభ్యులు రాందాస్ అశోక్, మహంకాళి శ్రీను, కటికల గోపాల్, హనుమంతరావు, రాందాస్ సంతోష్ ముదిరాజ్, గాంధీ నారాయణ, మహేందర్, బల్లారి అశోక్, మర్రి ప్రభాకర్ ప్రభాకర్, యాదగిరి, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. కంటి పరీక్షల శిబిరానికి సహకరించిన ముదిరాజు సంఘం నేతలకు కుటుంబ సభ్యులకు పిట్ల మోహన్ రాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# గొల్లపల్లిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



**చేజర్ల,నవంబర్ 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో మరియు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు ఆదేశాలతో శనివారం చేజర్ల మండలం గొల్లపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు 24 ఎల్ సోమశిల కాలువ అధ్యక్షులు ఉడత హజరత్తయ్య పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ నాలుగు వేలకు పెంచి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు బాసటగా నిలిచారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం అహర్నిశలు కష్టపడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.


# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

**-అధికారుల ఆదేశించిన పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్.**



**బాపట్ల,నవంబర్ 1 (వార్తాప్రభ) :** లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ వేటపాలెం మండలం, చల్లారెడ్డి పాలెం పంచాయతీలోని ఎస్.టి. కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ లబ్ధిదారులకి పింఛన్ స్వయంగా అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ పారదర్శకంగా అందాలని, పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండలం తహసిల్దార్ గీతరాణి, ఎంపిడివో రాజేష్ , సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన టీడీపీ నేత చింతల



**పెనుగంచిప్రోలు,నవంబర్ 1 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు, చుంచు రమేష్ బాబు, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అజాద్ తదితరులు పాల్గొన్నారు..

## బోధనా ఏకాదశి సందర్భంగా
# శ్రీ గంగాంబికా దేవస్థానం లో ప్రత్యేక పూజలు




**చెరుకుపల్లి మండలం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగాంబికా సమేత శ్రీ ఆనందీశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం కార్తీక మాసం బోధనా ఏకాదశి సందర్భంగా శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అలాగే స్వామివారికి విశేషమైన అలంకారము మంత్రపుష్పము ప్రసాద వితరణము చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థాన శాశ్వత ధర్మకర్త పొన్నపల్లి సత్యనారాయణ ,డాక్టర్ మన్నెం పవన్ కుమార్ సతీమణి శ్రమతి జ్యోతి కళ్యాణి, ఓగిరాల వీరాస్వామి, జంపాని శ్రీనివాసరావు, ఉల్లం గుంట సాంబశివరావు, ఉల్లంగుంట శివరామకృష్ణ, ప్రధాన అర్చకులు ప్రయాగ రాంబాబు, మహిళా మ తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్ ఉత్సవ్

## –అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** మాదాపూర్ లోని శిల్పారామం లో శనివారం తో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ ముగిసింది. పది రోజుల ఈ ఉత్సవ్ లో దాదాపుగా 80 చేనేత హస్తకళా ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి తనుశ్రీ తన ప్రదర్శనలో మహాకాళి కీర్తన,శివ కీర్తన,శ్రీ రామచంద్ర భజన ఎంతగానో అలరించాయి. మహారాష్ట్ర పూణే నుండి విచ్చేసిన ప్రముఖ కథక్ నాట్య గురు నీలిమ దేష్పాండే శిష్య బృందం మహాశివశంభో,దక్షయజ్ఞ,శివ శివద్రుపద్,శివ తాండవ,సుందర్ గోపాలం,వంశీలీల,రుక్మిణీనాయ,నారాయణ్ స్తోత్ర అంశాలను సమృద్ధి,సృష్టి,తన్మయీ,రుద్రాణి, అనిత, మృణ్మయీ, గాయత్రీ, యోగేంద్ర లు ప్రదర్శించి మెప్పించారు. వీరు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు శిల్పారామం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, నవంబర్ 1 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా స్టార్ క్యాంపెనర్ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ కర పత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్‌యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించండి

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,నవంబర్ 1 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా శనివారం షేక్‌పేట్ డివిజన్‌లోని ద్వారక నగర్ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్‌పేట్ గచ్చిబౌలి డివిజన్‌ల నాయకులు స్థానిక నేతలు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పన్నెండేళ్లుగా ఇరు పార్టీలను నమ్మి ప్రజలు ఓటు వేసినా, నాయకులు మాత్రమే సంపన్నులై సుఖంగా ఉన్నారని, కానీ జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్,బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి,అభివృద్ధి చేయగలిగే మోదీ పాలనను జూబ్లీహిల్స్‌కు అందించేందుకు బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలతో మమేకమవుతూ సాగిన పాద యాత్రలో కాంగ్రెస్,బీఆర్ఎస్,మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను, జూబ్లీహిల్స్ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ నిజమైన అభివృద్ధి సాధించాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే,సేవాభావంతో పనిచేసే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు. బీజేపీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని గంగాధర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించిందని,అదే మార్గంలో తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలంటే ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్,షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్,సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, స్వామి గౌడ్,నరేందర్ యాదవ్, దయాకర్,వరలక్ష్మి ధీరజ్, ఉదయ లక్ష్మీ,రంజిత్ పూరి, సుమన్, శేఖర్,శ్యామ్ యాదవ్, సామ్రాట్ గౌడ్,దుర్గా రామ్,గోపాల్, రాహుల్,గణేష్ ముదిరాజ్,విజయ్,మహేష్ తదితర స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు,బూత్ ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు

**-పరికి చెరువు పరిరక్షణ కమిటీ**



**జగద్గిరిగుట్ట,నవంబర్ 1 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి లోని ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చడం జరిగింది, కానీ నేడు మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి దృష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని శనివారం జగద్గిరిగుట్టలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలని. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చేసి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలని, ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామణి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్,సభ్యులు సాయి పంతులు, పవన్,ప్రవీణ్, బాబు,సహదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యం అతి ప్రమాదకరం

## – పిల్లల్లో ఉబ్బసం చికిత్సపై అవగాహన సదస్సు




**విజయవాడ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** "ఆధునిక కాలంలో పర్యావరణ కాలుష్యం, అలర్జీలు, వాతావరణ మార్పులు వంటి కారణాలతో పిల్లల్లో ఉబ్బసం కేసులు పెరుగుతున్నాయి. ఉబ్బసం నియంత్రించగలిగే వ్యాధి. పిల్లల శ్వాసకోశ ఆరోగ్యంపై తల్లితండ్రులకు పూర్తి అవగాహన అవసరం" అని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డా?టి.వి. విజయ్ కుమార్ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోరీమ్లో డాఎసమరం అధ్యక్ష తన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "పిల్లల్లో ఉబ్బసం–చికిత్స" అంశంపై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉబ్బసానికి దుమ్ము, కాలుష్యం, పొగ, అలర్జీలు, వైరల్ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, కుటుంబంలో ఆస్తమా లేదా అలర్జీ చరిత్ర ఉండటం. ప్రధాన కారణాలన్నారు. పిల్లల్లో ఉబ్బసం ఉన్నప్పుడు రాత్రివేళల్లో పదే పదే దగ్గు రావడం, ఊపిరి బిగుసుకుపోవడం, శ్వాసలో వీజింగ్ శబ్దం, ఛాతిలో బిగుతుగా అనిపించడం, శారీరక శ్రమ అనంతరం శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడటం వంటి లక్షణాలు కనబడతాయన్నారు. పిల్లల్లో ఉబ్బసం కలిగించే అలర్జీలను గుర్తించి వాటికి పూర్తిగా దూరంగా ఉంచడం, చలికాలంలో చల్లని గాలికి ఎక్కువగా గురికాకుండా చూడటంతో చాలావరకు ఉబ్బసం వ్యాధికి గురికాకుండా చేయవచ్చన్నారు. ఉబ్బసం చికిత్సలో ఇన్హాలర్స్ ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. ఇనేహేలర్లు ఉ బ్బసాన్ని నియంత్రించడమే కాకుండా ఎంతో సురక్షితమైనవి అన్నారు. ఇన్హేలర్లో పలు రకాలున్నాయన్నారు. ఉ బ్బసం అదుపుకు వైద్యులు సూచించిన మేరకు వీటిని సరైన రీతిలో వాడటం ఎంతో ముఖ్యమన్నారు. ఉబ్బసం కలిగే పిల్లలు వ్యాయామం చేయడం, శారీరక చురుకుదనం కలిగి ఉండటం, మంచి పౌష్టికాహారం తీసుకోవడం, సరైన నిద్ర కలిగి ఉండటం, ఒత్తిడిని నియంత్రించుకోవడం ఎంతో అవసరం అన్నారు. ఉబ్బసం నియంత్రించగలిగే వ్యాధి అని, సరైన అవగాహన, నిరంతర వైద్య పర్యవేక్షణ, ఇనోలర్ల వినియోగం, అలర్జీకు దూరంగా ఉంచడం చేయగలిగితే పిల్లలు పూర్తి ఆరోగ్యంగా జీవించగలరని ఆయన అన్నారు. సదస్సులో పలువురు అడిగిన ప్రశ్నలకు ఆయన సందేహ నివృత్తి చేసారు.

# సుజాతనగర్ లో ఘనంగా వనమా జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 1 (వార్తాప్రభ) :** సుజాతనగర్, కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు జన్మదిన సుజాతనగర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వనమా కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత వనమా కి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం తులసిరెడ్డి లౌడియా సత్యనారాయణ పెద్దమల్ల నరేంద్ర ప్రసాద్ గాజుల, కృష్ణ మసిన,శ్రీకాంత్ శేషాద్రి, కిషోర్ కార్తీక్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులతో ఎంపీ ఎమ్మెల్యే



**నందిగామ,నవంబర్ 1 (వార్తాప్రభ) :** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండల పర్యటనలో భాగంగా శనివారం ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడం వలన పలు పంటలు దెబ్బతినడంతో చందాపురం కేత వీరునిపాడు కమ్మవారిపాలెం గ్రామాల రైతులతో వారు సంభాషించారు. పంట నష్టపోయిన రైతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని చిన్ని భరోసా ఇచ్చారు. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం ప్రజాప్రతినిధులు అధికారులు, కూటమినేతలతో కలిసి తుఫాన్ ప్రభావిత పంట పొలాలను పరిశీలించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188